జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 7 సంచిక 153 | హైదరాబాద్, ఆగష్టు 16 బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00


# ఎర్రకోటపై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాని మోదీ



ఢిల్లీ: దేశవ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. కోట బురుజుపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతినుద్దేశించి మాట్లాడుతూ.. 140 కోట్ల భారతీయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పారు. బాపూజీ చూపిన అహింసా మార్గంలో స్వాతంత్ర్యం సాధించామన్నారు. స్వాతంత్ర్య సమరంలో అసువులుబాసిన మహానుభావులకు నమస్సుమాంజలులు పలుకుతున్నాని తెలిపారు. ఈ ఏడాది అరవిందుడు, దయానంద సరస్వతి 150వ జయంతి జరుపుకుంటున్నామని చెప్పారు. రాణి దుర్గావతి, మీరాబాయిని స్మరించుకోవాల్సిన తరుణమిదన్నారు. మణిపూర్‌లో జరిగిన హింత అత్యంత బాధాకరమైనదని తెలిపారు. కొద్దిరోజులుగా అక్కడ శాంతి నెలకొంటున్నదని, మణిపూర్‌కు యావజ్జాతి అండగా నిలుస్తున్నదని చెప్పారు. మణిపూర్‌లో నూరు శాతం శాంతి సాధించాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామని చెప్పారు. సంపూర్ణ శాంతి సంకల్పంతో చర్చలు సాగుతున్నాయని వెల్లడించారు. కాగా, ప్రధాని జెండా ఎగురవేసిన అనంతరం ఐఏఎఫ్ హెలికాప్టర్ పూలవర్షం కురిపించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష నేతలతో సహా పలువురు విశిష్ట అతిథులు హాజరయ్యారు. వేడుకల సందర్భంగా ఎర్రకోట బయట, లోపట ప్రభుత్వం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. అయితే ప్రధాని మోదీ ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేడయం ఇది పదోసారి.

# మాస్టర్ కీ ఛానల్ కార్యాలయంలో

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మాస్టర్ కీ టీవీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్నేహ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కటికల శివభాగ్యారావు, బి ఎం వినోద్ కుమార్, నేరెళ్ల కోటేశ్వరరావు, రామకృష్ణ, ఓ.నాగేశ్వరరావు, కుసుమ భోగరాజు, రాముడు, దయానంద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మొదట అతిథులు పూలే, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి ఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణ త్యాగాలు, కృషి, పట్టుదల కారణంగానే స్వతంత్ర భారతం అహింస ద్వారా ఏర్పడిందని అన్నారు. మహనీయుడు అంబేద్కర్ వల్లే విలువైన రాజ్యాంగం మనకు లభించిందన్నారు. కానీ స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు నిండినప్పటికీ దేశంలో అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రకారం హక్కులు నెరవేరుతున్నాయా అని ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. భారత దేశంలోని అట్టడుగున ఉన్న ప్రజలు ఇప్పటికీ దారిద్యాన్ని అనుభవిస్తూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పార్స్ నేషనల్ కన్వీనర్ మరియు స్నేహ గ్రూప్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా. కె. శివభాగ్యా రావు మాట్లాడుతూ.. 76 సంవత్సరాలుగా పూరి గుడిసెలు పూరి గుడిసెల గానే ఉందన్నారు, జీడీపీ పెరిగినప్పటికీ మత స్వేచ్ఛ గురుంచి ఇంకా పోరాడుతూనే ఉన్నామని, కుల సర్టిఫికెట్స్ గురుంచి పోరాడుతూనే ఉన్నామని, 76 సంవత్సరాలు వచ్చినప్పటికీ అడుక్కునే వారి శాతము తగ్గలేదన్నారు. దేశంలో మీడియా వ్యవస్థ ఒక కులానికి, మతానికి, పార్టీకి అనుగుణంగా వ్యవహారిస్తుందని అన్నారు. అందుకే మీడియాను వికేంద్రీకరణ పద్దతిలో నడపించాలనే ఉద్దేశ్యంతో ప్రతి మండలానికి మీడియా ఓనర్ ఉండాలనే సదుద్దేశంతో మాస్టర్ కీ టీవి ముందుకు వెళుతుందని వివరించారు.


(మిగతా 2లో..)


# గోల్కొండ కోటపై జాతీయ జెండా ఎగురవేసిన కేసీఆర్



హైదరాబాద్ : గోల్కొండ కోటపై జాతీయ జెండా రెపరెపలాడింది. 77వ స్వాంతంత్ర్య దినోత్సవం సందర్భంగా కోటలోని రాణిమహల్ ప్రాంగణంలో సీఎం కేసీఆర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకుముందు కేసీఆర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ నుంచి గోల్కొండకు చేరుకున్న సీఎం కేసీఆర్‌కు.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, కళాకారులు ఘన స్వాగతం పలికారు. అంతకుముందు ముఖ్యమంత్రి కేసీఆర్.. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఉన్న సైనిక వీరుల స్మారకం వద్ద అమరజవాన్లకు నివాళు లర్పించారు.

## అసాధారణ స్థాయిలో భారీ వర్షాలు..

**దెబ్బతిన్న ఇండ్లకు గృహలక్ష్మి కింద సాయం : సీఎం కేసీఆర్**



హైదరాబాద్ : రాష్ట్రంలో గత నెలలో అనూహ్యంగా, అసాధారణ స్థాయిలో భారీ వర్షాలు కురిశాయని సీఎం కేసీఆర్ తెలిపారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు అతివృష్టి పరిస్థితులను అంచనా వేస్తూ, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది అని కేసీఆర్ పేర్కొన్నారు. గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. భారీ వర్షాల నేపథ్యంలో వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించడానికి, ఆయా ప్రదేశాలకు సుశిక్షితులైన సిబ్బందినీ, పడవలనూ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను, భారత వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్లను వినియోగించింది అని కేసీఆర్ తెలిపారు. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. సహాయ శిబిరాలు ఏర్పాటుచేసి ఆదుకున్నది. తక్షణ సహాయ చర్యల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్లు విడుదల చేసింది. ఊహించనిరీతిలో కుంభవృష్టి కురిసి, వరదలు సంభవించినా, ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకొని ప్రాణ నష్టాన్ని, ఆస్తినష్టాన్నిచాలావరకు నివారించగలిగిందని సీఎం స్పష్టం చేశారు. అతివృష్టి కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుందని కేసీఆర్ హామీ ఇచ్చారు. దెబ్బతిన్న ఇళ్ళకు గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వం సాయం అందిస్తుంది. వరదలలో కోతకు గురైన పొలాల సంఖ్యను అంచనా వేయడం జరుగుతున్నది. జూన్, జూలై మాసాల్లో వర్షపాతంలో కలిగిన లోటును ఈ భారీ వర్షాలు భర్తీ చేశాయి. రాష్ట్రంలోని అన్ని జలాశయాలూ నిండుకుండలుగా మారాయ కేసీఆర్ పేర్కొన్నారు.

## పదేండ్ల కిందటి తెలంగాణను తలుచుకుంటే.. ఇప్పటికీ దు:ఖం తన్నుకొస్తది

హైదరాబాద్ : దేశ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో అహింసాయుతంగా, శాంతియుత పంథాలో మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం అని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. గోల్కొండ కోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి సీఎం కేసీఆర్ ప్రసంగించారు. సమైక్య పాలనలో తెలంగాణలోని అన్నిరంగాలూ విధ్వంసమైపోయాయని కేసీఆర్ పేర్కొన్నారు. నాటి తెలంగాణ నాయకత్వం సమైక్య నాయకులకు కొమ్ముకాస్తూ చేవచచ్చి చేష్టలుడిగి ప్రవర్తించడం వల్లనే తెలంగాణ తీవ్రమైన వివక్షకు, దోపిడీకి గురైంది. తెలంగాణ ప్రజలందరూ ఒక్కతాటిపై నిలిచి చేసిన సుదీర్ఘ ప్రజాఉద్యమం ఫలితంగా స్వరాష్ట్ర స్వప్నం సాకారమైందని తెలిపారు.


**తెలంగాణ పునర్నిర్మాణం ఒక పవిత్ర యజ్ఞం**

పది సంవత్సరాల కిందటి తెలంగాణ సంక్షుభిత జీవనచిత్రాన్ని తలుచుకుంటే ఇప్పటికీ గుండెలు పిండేసినట్లయి దు:ఖం తన్నుకొస్తది అని కేసీఆర్ అన్నారు. ఎటుచూసినా పడావుపడ్డ పొలాలు, పూడుకపోయి తుమ్మలు మొలిచిన చెరువులు, ఎండిపోయి దుబ్బతేలిన వాగులు, అడుగంటిన భూగర్భ జలాలు, ఎండిపోయిన బావులు, పాతాళం లోతుకు పోయినా సుక్క నీరు కానరాని బోర్లు, ఎడతెగని కరెంటు కోతలు, అర్ధరాత్రి మోటరు పెట్టబోయి కరంటు షాక్‌కో, పాము కాటుకో బలైపోయిన రైతన్నల జీవితాలు, అప్పుల ఊబిలో చిక్కి ఆశలు సైతం అడుగంటి ఆఖరుకు ఆత్మహత్యలే శరణ్యమైన అన్నదాతలు, బతుకుమీద ఆశ చచ్చి ఉరి పెట్టుకుంటున్న చేనేత కార్మికులు, యువకులంతా వలసెల్లిపోతే ముసలివాళ్లే మిగిలిన పల్లెలు, ఇండ్లకు తాళాలు పడి గడ్డి మొలుస్తున్న గోడలు, మొరం తేలిన వాకిళ్లు, ఎటుచూసినా ఆకలిచావులు, హాహాకారాలు, గంజి కేంద్రాలతో ఆదుకోవాల్సిన గడ్డు పరిస్థితులు ఉండే అని కేసీఆర్ పేర్కొన్నారు. ఇటువంటి అగమ్య గోచర పరిస్థితుల నడుమ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ పునర్నిర్మాణాన్ని ఒక పవిత్రయజ్ఞంగా నిర్వహించిందని సీఎం తెలిపారు. నిజాయితీతో, నిబద్ధతతో, నిరంతర మేధోమధనంతో అవిశ్రాంతంగా శ్రమించింది. విధ్వంసమైపోయిన తెలంగాణను విజయవంతంగా వికాసపథం వైపు నడిపించిందని కేసీఆర్ స్పష్టం చేశారు.

## వచ్చే ఏడాది మోదీ తన ఇంటిపై జెండా ఎగురవేస్తారు.. :ఖర్గే



ఢిల్లీ: 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటపై ప్రధాని మోదీ చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'వచ్చే ఏడాది ఎర్రకోట వద్ద కలుద్దాం' అన్న మోదీ వ్యాఖ్యలపై ఖర్గే స్పందిస్తూ.. ప్రధాని వ్యాఖ్యలు ఆయన అహంకారాన్ని చూపిస్తున్నాయని అన్నారు. వచ్చే ఏడాది ఎర్రకోటపై కాకుండా.. మోదీ తన ఇంటి వద్ద జెండా ఎగురవేస్తారని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నేడు ప్రధాని మోదీ ఎర్రకోట పై జెండా ఎగురవేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ.. వచ్చే ఏడాది మళ్లీ ఆగస్టు 15న వస్తానని, ఎర్రకోటపై జెండా ఎగురవేస్తానంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని వ్యాఖ్యలపై ఖర్గే స్పందిస్తూ.. 'ఆయన (ప్రధాని మోదీ) వచ్చే ఏడాది జెండా ఎగురవేస్తారు. కానీ, అది ఆయన ఇంటిపైనే. జయాపజయాలు నిర్ణయించేది ప్రజలు. అది ఓటర్ల చేతుల్లో ఉంది. 2024లో మరోసారి జెండా ఎగురవేస్తానని 2023లోనే చెప్పడం మోదీ అహంకారాన్ని చూపిస్తోంది' అని ఖర్గే వ్యాఖ్యానించారు.

## సమరయోధుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

### త్రివర్ణ పతాకాన్ని ఎగర వేసిన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్




మంచిర్యాల టౌన్, ఆగష్టు 15, ప్రజాపాలన: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చెన్నూర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ బాబు మందమర్రి మండలంలో ఊరు మందమర్రి లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం చెన్నూరు నియోజకవర్గంలోని భీమారం పార్టీ కార్యాలయం, చెన్నూర్ పార్టీ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగర వేసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా చెన్నూర్ పట్టణం తెలంగాణ తల్లి విగ్రహానికి, మహనీయులైన సావిత్రి భాయ్ పూలే, జ్యోతి రావ్ పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాల కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ బాబు మాట్లాడుతూ అనేక మంది స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. నేటికి 77 యేండ్ల స్వాతంత్ర్యం లో తెలంగాణ ప్రజలు ఇంకా బానిసల్లా చూడబడుతున్నారు అని, ముఖ్యంగా రాష్ట్ర లోని చెన్నూరు నియోజకవర్గ ప్రజలు మరింత అణిచివేతకు గురి అవుతున్నారు అని, చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్థానిక ప్రజలను బందీలుగా చేసుకొని అరాచక పాలన కొనసాగించడం జరుగుతుంది అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు యువకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా శాసన సభ్యులు నడిపెల్లి దివాకర్ రావు జన్మదిన వేడుకలు



మంచిర్యాల టౌన్, ఆగస్టు 15, ప్రజాపాలన : ఘనంగా శాసన సభ్యులు నడిపెల్లి దివాకర్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం రోజు నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో శ్రీ సాయి వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలసి కేక్ కట్ చేసి అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి హైమద్ పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి కాటంరాజు పట్టణ ప్రచార కార్యదర్శి సోహెబ్ టి ఆర్ ఎస్ వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు దగ్గుల మధు వార్డు యూత్ అధ్యక్షులు గుమ్ముల ప్రవీణ్ యూత్ మాజీ అధ్యక్షులు మండల క్రాంతి మాజీ వార్డ్ నెంబర్ దుర్గాప్రసాద్ సాతుర్ రమేష్ యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంటిలో బీరువా పగలగొట్టి చోరీ



శంకరపట్నం ఆగస్టు 15 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన రణవేణి శ్రీనివాస్ సోమవారం సాయంత్రం తన ఇంటికి తాళం వేసి కరీంనగర్ వెళ్లి వచ్చేసరికి దండగలు ఇంటి తాలాన్ని పగలగొట్టి ఇంటిలోని బీరువా తెరిచి అందులోని తులం బంగారం 25 వేల నగదు 20 తులాల వెండిని ఎత్తుకెళ్లినట్టు బాధితులు తెలియజేశారు. స్థానిక పోలీసులు క్లూస్ టీం సహాయంతో ఎంక్వైరీ చేపట్టారు.

## తాడిచెట్టుపై నుండి పడిన గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



శంకరపట్నం ఆగస్టు 15 ప్రజాపాలన రిపోర్టర్: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలోని వెట్టుపల్లి గ్రామంలో సోమవారం సాయంకాలం తాటికల్లు తీసేందుకు తాడిచెట్టు ఎక్కుతుండగా గుర్రం రవి అనే గీత కార్మికుడు, గుర్తింపు పొందిన చిరుతల రామాయణ కళాకారుడు ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయాడు. పక్కనే ఉన్న తోటి గీత కార్మికులు గమనించి హుటాహుటిన ఒక ఆటోలో హుజురాబాద్ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ గాయపడిన రవిని పరీక్షించిన వైద్యులు వెన్నెముక, పక్కటెముకలు విరిగాయని మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించాలని కుటుంబ సభ్యులకు తెలుపగా, వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఎంజీఎం వైద్యులు స్కానింగ్ చేసి వెన్నముకకు శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు తెలిపారని గాయపడిన రవి భార్య శైలజ తెలిపారు. కుటుంబ యజమాని ప్రమాదానికి గురై, ఆందోళనకు గురవుతున్న కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యము అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మాస్టర్ కీ ఛానల్ కార్యాలయంలో..

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు










(మొదటి పేజీ తరువాయి)

ఈ విధంగా ఛానెల్ను నిర్మించి, ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేయాలనే తాపత్రయంతో స్నేహా గ్రూప్ ముందుకు వెళతుందని పేర్కొన్నారు. నేరెళ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ వందేమాతర ట్రైన్ లాంటివి ఇందిగాంధీ టైం లో నే జపాన్ లో స్టార్ట్ చేసారు అన్నారు. 76 సవత్సరాలు వచ్చిన ఇప్పటికి జీడీపీ లో వ్యత్యాసం కనిపిస్తుందని అన్నారు. పేదవారు ఇంకా పేదవారుగానే ఉన్నారన్నారు. మీడియాను ప్రతిఒక్కరికి దగ్గరికి నడిపిస్తున్న ప్రతి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం పలువురు అతిథులు మాట్లాడుతూ.. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ కీ టీవీ ఇన్పుట్ ఎడిటర్ దుర్గాప్రసాద్, డెస్క్ ఇంచార్జ్ పురుషోత్తం, కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, సుదా మాధురి, సిబ్బంది, పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనని దేశభక్తులు!'

దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులు భగత్సింగ్, సచ్చీంద్రనాథ్ సన్యాల్, చంద్రశేఖర ఆజాద్, సుఖ్దేవ్ థాపర్లు. వీరంతా కలిసి, నాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడటానికి 1928లో న్యూఢిల్లీలోని ఫిరోజ్షా కోట్లలో ఒక విప్లవ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దాని పేరు హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ (హెచ్ఎస్ఆర్ఏ) దీన్నే హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ-అని కూడా వ్యవహరించేవారు. నాటి యువకులంతా ఎక్కువ సంఖ్యలో ఆకర్షింపబడి ఇందులో భాగస్వాములయ్యేవారు. అలా సభ్యుడయిన వాడే కేశవ్ బలిరామ్ హెడ్గేవర్. తిన్నింటి వాసాలు లెక్కపెట్టే మనస్తత్వమున్న హెడ్గేవర్ త్వరలోనే తన బుద్ధి బయట పెట్టుకున్నాడు. తన ఉన్న హెచ్ఎన్ఆర్ఏ వివరాలన్నీ రహస్యంగా బ్రిటిష్ అధికారులకు చేరవేయడం ప్రారంభించాడు. ఆరకంగా బ్రిటిష్ గూఢచారిగా మారిపోయాడు. నాటి బ్రిటిష్వారి ప్రోద్బలంతో 27 సెప్టెంబర్ 1925న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) స్థాపించాడు. ఇది నాటి బ్రిటిష్ పాలకులకు అనుకూలంగా పని చేయడానికి ఏర్పడిన సంఘం. హిందూత్వను బలపరచడం దాని ధ్యేయం. హెచ్చెస్ ఆర్ఏ-కు పూర్తి వ్యతిరేకం!

బ్రిటిష్కు వ్యతిరేకంగా ఎవరూ ఏ విధమైన ఉద్యమాలు చేయకుండా అరికట్టడం ఆనాటి ఆర్ఎస్ఎస్ విధి. అందువల్ల నాటి స్వాతంత్ర్యోద్యమాన్ని దొంగదెబ్బ తీసినవాడు కేశవ్ బలరామ్ హెడ్గేవర్. దొంగే దొంగా.. దొంగా.. అని గగ్గోలు పెట్టినట్టు ఆనాటి నుంచి ఈనాటి వరకు ఇలాంటి దేశద్రోహులే తమని తాము దేశభక్తులుగా ప్రకటించుకుంటున్నారు. పైగా మిగతా వారెవరూ దేశభక్తులు కారని, అది తమకు మాత్రమే చెందిన పేటెంట్ హక్కయినట్టు వ్యవహరిస్తున్నారు. 9 ఆగస్టు 1925న జరిగిన 'కకొరి రైలు దోపిడీ' కి సంబంధించిన విచారణలో హెడ్గేవర్ బ్రిటిష్ వారికి పూర్తి సహకారం అందించాడు. రామ్ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్సింగ్, రాజేంద్రనాథ్ లహరి, అశ్ఫఖుల్లా ఖాన్లకు 19 డిసెంబర్ 1927న మరణశిక్షలు పడడానికి కారణమయ్యాడు. మరో 16మందికి దీర్ఘకాలిక జైలు శిక్షలు, మరో 40మందికి వివిధ శిక్షలు పడటానికి కారణమయ్యాడు. ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి ఊడిగం చేసిన ఈ ఆర్ఎస్ఎస్ దేశభక్తులు నేడు దేశభక్తి మీద భాషణలిస్తున్నారు. హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ప్రకటించిన మ్యానిఫెస్టో 'ద రెవల్యూషనరీ' కకోరి కుట్రకేసులో బ్రిటిష్ వారికి ఒక సాక్ష్యమైంది. మరణశిక్షను అనుభవించిన బిస్మిల్, అశ్ఫఖుల్లాలు విప్లవకవులు. వీరి రచనల్ని భగత్సింగ్ అభిమానించేవాడు.

స్వాతంత్ర్య సమరంలోకి దూకి తమ ప్రాణాల్ని సైతం అర్పించడానికి సిద్ధపడ్డ భారతీయ యువకుల్ని అదుపు చేయడానికి, వారి ధ్యేయాన్ని, గమ్యాన్ని మార్చడానికి హెడ్గేవర్ అనే ఆ 'దేశభక్తుడు' చాలా శ్రమించాడు. అహింసా సిద్ధాంతంతో బ్రిటిష్ తుపాకి తూటాలకు సైతం భయపడక ఎదురొడ్డి నిలబడ్డ దేశ ప్రజల మనోధైర్యం ముందు హెడ్గేవర్ ఆర్ఎస్ఎస్ కుట్రలు పనికిరాలేదు. స్వాతంత్ర్యం ప్రకటింపబడింది. మూడు రంగుల జెండాను జాతీయ పతాకంగా స్వీకరించడం జరిగింది. విధిలేక మొదటి సంవత్సరం జాతీయ జెండాను ఎగరేసిన ఆర్ఎస్ఎస్ చీఫ్ హెడ్గేవర్, మరుసటి సంవత్సరం నుంచి దాన్ని పూర్తిగా వ్యతిరేకించడం ప్రారంభించాడు. ఆర్ఎస్ఎస్ అధికారిక పత్రిక 'ఆర్గనైజర్' 14 ఆగస్టు 1947 సంచికలో ఈ విధంగా ప్రకటించుకున్నారు.

''ఏదో అదృష్టం కలిసొచ్చి స్వాతంత్ర్యం సాధించుకున్న వీరికి మరో ముఖ్యమైన విషయమేదీ కనబడలేదు. ఓ మూడు రంగులజెండాను జాతీయ జెండాగా ఆమోదించుకున్నారు. ఆ జెండాను హిందువులు ఎన్నటికీ గౌరవించరు. మూడు అనే సంఖ్య చాలా అశుభమైంది. జాతీయ పతాకంలో ఉన్న మూడు రంగులు దేశ ప్రజల మానసిక స్థితి మీద తీవ్రమైన వ్యతిరేక ప్రభావం చూపగలదు. ఫలితంగా దేశ భవిష్యత్తు దుర్భరంగా ఉంటుంది'' అని! త్రివర్ణ పతాకంతో భారతదేశం ఎప్పుడూ ఎక్కడా కష్టాలు ఎదుర్కోలేదు. స్వతంత్ర దేశంగా గర్వంగానే నిలబడింది. కష్టాలంటే అది ఆర్ఎస్ఎస్ – బీజేపీల అనాలోచిత నిర్ణయాల వల్ల వచ్చినవే. వస్తున్నవే. జాతీయ జెండాపై ఆర్ఎస్ఎస్ అభిప్రాయం ఆ విధంగా ఉంది. కాబట్టే, ప్రధాని మోడీ ఒక యోగాడే సందర్భంగా జాతీయ జెండాతో చెమట తుడుచుకుని దేశాన్ని, దేశ ప్రజల మనోభావాల్నీ అవమానపరిచారు. ఎంతైనా ఆయన ఆర్ఎస్ఎస్ కార్యకర్త కదా? కేశవ్ బలిరామ్ హెడ్గేవర్ తర్వాత మాధవ్ సదాశివ్ (ఎమ్మెస్) గోల్వాల్కర్ సంఘ్ చాలక్ బాధ్యతలు (1940) తీసుకున్నాడు. ఈయన హెడ్గేవర్ కన్నా మరో అడుగు ముందుకేశాడు. బ్రిటిష్ ప్రభుత్వం అడుగులకు మడుగు లొత్తడంతో పాటు, దేశ ప్రజల మనసుల్లో విషబీజాలు నాటాడు. దేశంలో అత్యధికులు హిందువులు కాబట్టి, వారిని ఏకం చేయడం కోసం అల్పసంఖ్యాకులు పట్ల ద్వేషభావం వ్యాప్తి చేశాడు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం దేశభక్తి కాదని, హిందూమతాన్ని, సంస్కృతిని పరిరక్షించుకోవడమే దేశభక్తి – అని నూరిపోశాడు.

దేశమంతా క్విట్ ఇండియా ఉద్యమం ఉధృతంగా సాగుతూ ఉంటే.. అందులో పాల్గొనగూడదని తన సంఘ్ పరివార్ సభ్యులకు గోల్వాల్కర్ పిలుపునిచ్చాడు. అది కొంత వరకు పనిచేసింది. ఫలితంగా 1942లో బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటును అణచివేయడంలో రాష్ట్రీయ స్వయం సేవకులు అందించిన తోడ్పాటు చాలా గొప్పది" అని నాటి బ్రిటిష్ ప్రభుత్వం బొంబాయిలో ఆర్ఎస్ఎస్కు ఒక ప్రశంసాపత్రం అందించింది. ఇవి చరిత్రలోని వాస్తవాలు. పుస్తకాలు చదివినా, ఇంటర్నెట్లో వెతికినా ఈ విషయాలన్నీ దొరుకుతాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ఆర్ఎస్ఎస్-బీజేపీ ఆ మూలసూత్రాలతోనే పనిచేయడం మనం చూస్తున్నాం. ఆర్ఎస్ఎస్ చరిత్రను గ్రంథస్థం చేసిన సి.పి. భిషకర్ పుస్తకం చదివినా ఈ విషయాలన్నీ తెలుస్తాయి. అడోల్ఫ్ హిట్లర్, బెనిటో ముస్సోలినీల భావజాలాన్ని సంఘ్ పరివార్ ప్రముఖులు ఇష్టపడే వారని తెలియజేసింది ఆయనే.

గాంధీజీ హత్య నేపథ్యంలో 4 ఫిబ్రవరి 1948న ఆర్ఎస్ఎస్ రెండోసారి నిషేధానికి గురయ్యింది. అప్పుడు 'భారత రాజ్యాంగానికి విధేయులమై ఉంటామనీ, జాతీయ పతాకాన్ని గౌరవిస్తామని, ప్రతిజ్ఞ చేసి, గోల్వాల్కర్ నేతృత్వంలో 11 ఏప్రిల్ 1949న నిషేధాన్ని ఎత్తివేయాల్సిందిగా అభ్యర్థించి ఆర్ఎస్ఎస్ ప్రాధేయపడింది. మూడు నెలల తర్వాత నెహ్రూ ప్రభుత్వం నిషేధాన్ని ఎత్తేసింది. అయినా కూడా తన ప్రతిజ్ఞకి తానే విలువలేకుండా చేసుకున్న సంఘ్ పరివార్, ఈ రోజుకు కూడా జాతీయ జెండాను గౌరవించదు. రాజ్యాంగానికి విరుద్ధంగా తీవ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉంది. దేశాన్ని ఆనాడు ముక్కలు చేయడంలో ఆర్ఎస్ఎస్ ముఖ్య భూమికను పోషించింది. విభజన తర్వాత కూడా దేశంలో అశాంతి నెలకొల్పుతూ వస్తోంది. స్వాతంత్ర్య ఉద్యమంలో కలిసి పోరాడిన 'హిందూ ముస్లింల మధ్య ద్వేషాన్ని రగిలించి మత కలహాల్ని సృష్టించింది. ఇంకా ఆ ప్రయత్నంలోనే ఉంది. స్వాతంత్ర్యం సాధించుకుని ఏడు దశాబ్దాలైపోయిన తర్వాత కూడా, ఆరెఎస్ఎస్ అభివృద్ధి నిరోధక శక్తిగా నిలబడింది.

భారత రాజ్యాంగం పట్ల ఆర్ఎస్ఎస్కు ఎలాంటి అభిప్రాయం ఉందో చూద్దాం. వారి అధికారిక పత్రిక ఆర్గనైజర్ 30 నవంబర్ 1949 నాటి సంచికలో ఇలా ప్రకటించుకున్నారు.. "భారతదేశానికి కొత్తగా రాజ్యాంగం రాయాల్సిన అవసరమే లేదు. పురాతన కాలంలో మనువురాసిన గొప్పగొప్ప సూత్రాలు మనకు ఉండనే ఉన్నాయి. నేటి రాజ్యాంగంలో వాటి ప్రస్తావన లేకపోవడం విచారించదగ్గ విషయం. ప్రపంచానికి దారి చూపగల 'మనుధర్మశాస్త్రం' ఈ రాజ్యాంగ నిపుణులకు కనీసం గుర్తుకు రాకపోవడం ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యం! అని ఆర్ఎస్ఎస్ అంతటితో ఆగలేదు. 6 ఫిబ్రవరి 1950 నాటి సంచికలో 'హృదయాలను పరిపాలించే మనువు' శీర్షికతో ఒక వ్యాసం ప్రచురించింది. అందులో ఇలా ఉంది.. "ఈ దేశంలో మనువుకు రోజులు చెల్లిపోయాయి.. అని అంబేద్కర్ బొంబాయిలో అన్నట్టు తెలిసింది. కానీ, అది జరగని పని. దాన్ని జరగనివ్వం కూడా! మనువు ప్రతి హిందువైన వాడి మనసులో ఎల్లప్పుడూ ఉంటాడు. మనువు సూత్రాలు జన జీవితంలో కొనసాగుతాయి. శూద్రులు కూడా మనువుని పూజిస్తారు. సమానత్వం గనక ఆచరణలోకి వస్తే, దేశం బలహీన పడుతుంది. వ్యక్తులు దుర్బలులవుతారు." 26 జనవరి 1950న రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంలో బాబా సాహెబ్ అంబేద్కర్ ''మన రాజ్యాంగం దేశంలో సమానత్వాన్ని సాధిస్తుంది" అని అన్నందుకు ఆర్ఎస్ఎస్ పై విధంగా స్పందించింది. రాజ్యాంగ వ్యతిరేకతను బాహాటంగా ప్రకటించింది. తమకు మనుధర్మ శాస్త్రమే అనుసరణీయమని చెప్పుకుంది. అందుకే చూడండి. బలహీన వర్గాలు ఆర్ఎస్ఎస్ కోసం ఎన్ని త్యాగాలు చేసినా, దాని అధినేతలుగా మాత్రం కేవలం బ్రాహ్మణులే కొనసాగుతూ ఉండటం మనం ఇప్పటికీ చూస్తున్నాం. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా, పాల్గొనేవారిని అడ్డగించి, ఎంతోమంది దేశభక్తుల మరణానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన ఆర్ఎస్ఎస్ వారు తమకు తాము దేశభక్తులమని చెప్పుకోవడాన్ని దేశ ప్రజల్ని ఒప్పుకుంటారా? వారు చేసే దేశభక్తి ఉద్బోధలు, ఉపన్యాసాలు ఎంత అసంబద్ధమైనవన్నది ఆలోచించకుండా ఉంటారా? గాంధీజీ హంతకుడికీ తమ సంస్థకూ ఎలాంటి సంబంధమూ లేదని ఆనాడు ప్రకటించుకుని, తర్వాత కాలంలో మరి ఎందుకు నాథూరామ్ గాడ్సేను ఆరాధిస్తున్నారూ? ఆర్ఎస్ఎస్కు – పాకిస్థాన్ ఐఎస్సైకి సంబంధాలున్నాయన్న వాదన బలంగానే వినిపిస్తోంది. వికీలిక్స్ బయటపెట్టిన స్విస్ బ్యాంక్ ఖాతాల్లో ఎక్కువ శాతం సంఘ్ పరివార్ నాయకులవే ఉన్నాయనీ, అందుకే బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆ జాబితా కనబడకుండా మాయం చేసిందనీ ఒక వాదన ఉంది. 'వంద రోజుల్లో నల్లధనం వెనక్కి తెస్తానన్న' దేశ ప్రధాని మోడీ, ఆ పని చేయలేకపోవడానికి కారణం ఇదే అయి ఉంటుందని జనం అనుకుంటున్నారు. ఇవన్నీ చూస్తే దేశంలో ఉగ్రవాదం పెచ్చరిల్లి పోవడానికీ, దేశ ఆర్థిక ప్రగతి నానాటికీ దిగజారుతూ పోవడానికీ, అతి పెద్ద ఆర్థిక నేరగాళ్లు దేశం నుంచి పారిపోవడానికీ కారణం ఆర్ఎస్ఎస్ – బీజేపీలు కలిసికట్టుగా ఆ పనులు చేస్తున్నాయా? అనే అనుమానం ఈ దేశ ప్రజలకు కలుగుతూ ఉంది. అబద్ధాల కోరులు, ఆర్థిక నేరగాళ్లు, తీవ్రవాదులు, దేశద్రోహులు అంతా కలిసి తమను తాము దేశభక్తులుగా ప్రకటించుకుంటూ ఉంటే అసహ్యంగానూ వికారంగానూ ఉంది. పైగా వాళ్ళే దేశభక్తులనేది నిర్ణయించి చెప్పడం వికృతాలలో కెల్లా వికృతం! అసలు వీళ్లు దేశభక్తి అనే పదానికి అర్థమే మార్చేశారు. అందువల్ల ఇలాంటి వారిని అన్ని రకాలుగా ఎదుర్కోవడం, వారి కుట్రలను ఛేదించటం.. ఈ దేశ ప్రజల తక్షణ కర్తవ్యం! వారిని సమాయత్తం చేసే బాధ్యత మేధావులది. భిన్నత్వంలో ఏకత్వం సాధించుకున్న దేశం, తన అస్తిత్వాన్ని కోల్పోకముందే మేల్కోవాల్సి ఉంది. దేశ ప్రజలంతా అప్రమత్తతతో ఉండాల్సిన సమయం ఆసన్నమైంది. భారత్ ఇప్పుడు మతరాజ్యంగా మారిపోవాలా? లేక సర్వహిత, సమభావంతో సమున్నతంగా నిలవాలా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి.

**డాక్టర్ దేవరాజు మహారాజు.**
**సుప్రసిద్ధ సాహితీ వేత్త,**

## వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



ఎర్రుపాలెం ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం యొక్క ఆవరణలో మంగళవారం నాడు దేవస్థాన ఫౌండర్ ట్రస్టీ వారిచే పతాకావిష్కరణ గావించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తూరు జగన్మోహన్రావు కార్యనిర్వహణాధికారి బుర్రి శ్రీనివాస్, సూపరిండెంట్,కె. విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ , వేద పండితులు, అర్చకులు, సిబ్బంది మరియు జమలాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దేశ్పాండే జన్మదిన వేడుకలు

సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: సంగారెడ్డి నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి రాజేశ్వరరావు దేశ్పాండే జన్మదిన వేడుకలు సంగారెడ్డి పట్టణంలోని బీజేపీ నియోజకవర్గ కార్యాలయం ఆవరణలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించిన అనంతరం ఈ వేడుక జరిగింది.



అభిమానులు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి దేశ్పాండే కేక్ కట్ చేశారు. ముందుగా అందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ, వేడుకలకు హాజరైన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమిష్టి కృషితో రానున్న సార్వత్రిక ఎన్నికలలో సంగారెడ్డి నియోజకవర్గంలో విజయం సాధించి బీజేపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. కార్యకర్తలు అందరం కలిసి మెలిసి పార్టీ సూచించిన కార్యక్రమాలు విజయవంతం చేసి పార్టీ విజయానికి ప్రతి ఒక్కరం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, నాగరాజు, విజయ్ కుమార్, వాసు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి



చేవెళ్ల ఆగస్టు15, (ప్రజా పాలన): చేవెళ్ల మండల కందవాడ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి 10%10 శాంతం మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థి వడ్ల వైష్ణవికి న్యాయవది కందవాడ ఉప సర్పంచ్ గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్ లాప్టాప్ బహుమతిగా అందజేశారు. ఈ సేవా కార్యక్రమం గత మూడు సంవత్సరాలుగా కందవాడ గ్రామ ఉపసర్పంచ్ కావ్య కృష్ణ గౌడ్ ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్లో టాపర్ గ తిన్నత సాధించిన వారికి లాప్ టాప్ లను బహుకరిస్తున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. కష్టపడి చదివేవారికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. ఆధునిక సమాజంలో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో ముఖ్యమన్నారు. చదువుకున్న పేద విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టమన్నారు. ప్రతి ఏటా టాపర్గా నిలిచిన విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆదర్శ నిలిచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశంసలు పత్రం అందుకున్న సంగారెడ్డి డి.పి.ఆర్.ఇ.



హైదరాబాద్ 15 ఆగస్టు ప్రజాపాలన: రాష్ట్ర వ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ జిల్లాల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. సంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర పోలీసు శాఖ మాత్యులు మహమ్మద్ అలీ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన పలువురు శాఖల ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో అభినందించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్. శరత్, చేనేత అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు వివిధ మండలాల నుంచి ప్రశంసాపత్రం స్వీకరించడానికి వచ్చిన ఉద్యోగులు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ తుమ్మల పల్లి జగదీశ్వర్ కు77 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని మంత్రి వర్యులు అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న పలువురు అధికారులకు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా యూనిట్ అధ్యక్షులు అంజయ్య తాల్క అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పనిచేసే పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ మరియు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ల సేవలను గుర్తించలెకపోవడం మరియు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ మొత్తానికి ఒక్కరికే ప్రశంసా పత్రాన్ని అందజేయడం సోచనీయమన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ మరియు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల సేవలను కూడా గుర్తించాలని ఈ సందర్భంగా మనవి చేశారు.

## పూలే అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాపాలన ప్రతినిధి షాబాద్ షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో పూలే అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో 77వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ స్టాచు ఆవరణంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చాగంటి అర్జునయ్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సత్యనారాయణ సీనియర్ నాయకుడు అంజయ్య న్యాయవాది అంతారం నరసింహులు చాగంటి అర్జునయ్య మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ స్వతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పునరంగితం కావాలని అన్నారు 200 సంవత్సరాలు భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటిష్ వారు భారతీయులను ఎన్నో చిత్రహింసలకు గురి చేస్తూ నిరంకుశ పాలనను కొనసాగించారు అది ఎదిరించిన నాయకులను ఎన్నో కష్టాలకు గురిచేసి పెట్టకూడని అవస్థలు పెట్టి జంతువుల కన్నా హీనంగా బలి పశువులను చేసి ఆడుకున్నారు భారతీయ మహిళల మానప్రాణాలను తీసుకున్నారు అని అన్నారు ఇప్పుడు ఇంత స్వేచ్ఛగా ఎవరికి నచ్చిన జీవితం వాళ్లు కొనసాగిస్తూ స్వేచ్ఛ స్వతంతాన్ని అనుభవిస్తూ జీవిస్తున్నామంటే అది ఆ మహానుభావుల చలివేనని అన్నారు స్వతంత్ర సమరయోధులను స్మరించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు వాళ్లు ఆనాడు కష్టనష్టాలకోర్చి ప్రాణాలను సైతం త్యాగం చేసి స్వతంత్రాన్ని సాధించారంటే అది మన అదృష్టంగా భావించాలని అన్నారు అదేవిధంగా వాళ్లను స్మరించుకోవడం మన బాధ్యత అయితే వాళ్లు ప్రసాదించిన స్వతంత్రాన్ని అనుభవిస్తూ మన భవిష్యత్తును అభివృద్ధి పథంలో నడిపించినప్పుడే వాళ్ల ఆత్మలకు శాంతి చేకూర్చిన వాళ్ళం అవుతాం అని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుహాసిని సత్యనారాయణ డిప్యూటీ సర్పంచి గోపాల్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ సీనియర్ నాయకుడు అంజయ్య న్యాయవాది నరసింహులు అధ్యక్షుడు అర్జునయ్య %ఎ% రామచంద్రయ్య వార్డ్ మెంబర్ రామచంద్రయ్య వాసు రాజలింగం సురేష్ గౌడ్ నారాయణ జాంగిలయ్య నర్సింలు (టిల్లు) నిరంజన్ శ్రీకాంత్ మహేష్ %ూా% రామచంద్రయ్య శివ నందు సురేష్ నాగేష్ అంజి హనుమంతు శంకరయ్య జర్నలిస్టు మురళి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అశ్వరావుపేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



అశ్వరావుపేట ప్రజా పాలన (ప్రతినిధి) అశ్వరావుపేట మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, అలాగే పోలీస్ స్టేషన్లో సీఐ, పలు ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, పంచాయతీ ఆఫీసులలో సర్పంచులు పారాయగూడెం పంచాయతీ ఆఫీసులో సర్పంచ్ నార్లపాటి సుమతి,ప్రైవేట్ సంస్థలలో జెండా ఎగురవేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ చిట్టూరి పణీంద్ర, జడ్పిటిసి చెన్నంశెట్టి వరలక్ష్మి, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, అశ్వారావుపేట టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి పుల్లారావు జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ సుబ్రహ్మణ్యం, నాయకులు కాసాని చంద్రమోహన్, ఆలపాటి రాము, నార్లపాటి రాములు, రాజమోహన్ రెడ్డి ,అరటికాయల రవి, నార్లపాటి సుమతి వార్డు మెంబర్లు చెప్పనపల్లి జుజ్జూరపు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16వ తేదీ నుండి కాంట్రాక్టు ఎఎన్ఎంల సమ్మె



మంచిర్యాల టౌన్, ఆగష్టు 15, ప్రజాపాలన : కాంట్రాక్టు ఎఎన్ఎం లు జిల్లా కేంద్రంలోని సి ఐ టి యు జిల్లా కార్యాలయంలో తెలంగాణ యూనిటైడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షురాలు పద్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనిటైడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సి ఐ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న అన్ని రకాల కాంట్రాక్టు ఏఎన్ఎం ల సమస్యలు పరిష్కరించాలని దశల వారీగా ప్రభుత్వానికి విన్న వించిన ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. బుధవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి అన్ని రకాల కాంట్రాక్ట్ ఏఎన్ఎం లు అందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మి సరిత వెంకటేశ్వరి వసంత దివ్య సత్యవతి విజయ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

### శంకరపట్నంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

శంకరపట్నం ఆగస్టు 15 ప్రజాపాలన రిపోర్టర్: 77 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం శంకరపట్నం మండలం రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో జోగినిపెల్లి అనుపమ జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఉమ్మెంతుల సరోజన, వైస్ ఎంపీపీ పులికోట రమేష్, ఎంపీఓ కాజాబషరుద్దిన్, ఆర్.ఐ లక్ష్మారెడ్డి, అరుణ కార్యాలయ సిబ్బంది, పోలీస్ శాఖ పాల్గొని జెండా వందనం చేస్తూ జాతీయ గీతాలాపన చేశారు.

## ఉప్పల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మేడిపల్లి, ఆగస్టు 15 (ప్రజాపాలన ప్రతినిధి) :77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకటరావు, మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రామంతాపూర్ ఇందిరా నగర్ సర్కిల్లో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుతో కలసి మాజీ ఎమ్మెల్యే, బిజెపి ఉపాధ్యక్షులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ బిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ సెక్రెటరీ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్ లోని వార్డ్ ఆఫీస్, పిఎస్ కాలనీ, గణేష్ నగర్, నవరంగూడ, రామ్ రెడ్డి నగర్, జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. హబ్సిగూడలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## పి వీ నరసింహారావు ఔషధ వనంలో హరితహారం



చేవెళ్ల ఆగస్టు 15, (ప్రజాపాలన ):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల కేంద్రం తోల్కట్ట గ్రామంలో పి వీ నరసింహారావు ఔషధ వనంలో 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హరితహారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. కల్వకుంట్ల ఎమ్మెల్సీ కవిత ఎమ్మెల్సీ సూరబీ వాణి దేవి ఎమ్మెల్యే కాలే యాదయ్య లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు స్వసంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో మహనీయుల పోరాట ఫలితమే రోజు జరుపుకుంటున్న స్వాతంత్రం అని అన్నారు. స్వాతంత్ర దినోత్సవం రోజున ఇలాంటి హరితహారం కార్యక్రమం లో పాల్గొని మొక్కలు నాటడం చాలా గొప్ప విషయం అని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు సేవ భావం కలిగి ఉండాలని, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 16, ఆగష్టు 2023

## నిజాన్ని వెల్లడి చేయడమే నేరమా ?

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక కొత్త సూచిక విడుదల చేసింది. దాని ఆధారంగా దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిపోయిందని ప్రకటించింది. గత 70 సంవత్సరాలుగా దేశంలోగాని, అంతర్జాతీయంగాగాని పేదరికానికి సంబంధించి ఉన్న అర్థానికి భిన్నమైన రీతిలో ప్రభుత్వం పేదరికం గురించి చెప్తోంది. కుళాయినీరు, విద్యుత్ కనెక్షన్, రేకుల ఇల్లు గాని స్లాబు ఇల్లు గాని, బ్యాంక్ అకౌంట్ ( అందులో సున్నా బ్యాలెన్స్ ఉన్నా సరే) ఉంటే పేదరికం లేనట్టే. గడిచిన మూడు దశాబ్దాల కాలపు నయా ఉదారవాద విధానాల కాలంలో దేశ ప్రజల పౌష్టికాహార లభ్యత క్రమంగా దిగజారుతోంది. దేశ ప్రజలు పౌష్టికాహారం పొందుతున్నదీ లేనిదీ అయిదేళ్ళకోమారు సర్వే చేస్తారు. ఈ సర్వేలు తలసరి కేలరీల లభ్యత, మాంసకృత్తుల లభ్యత తగ్గిపోతున్నట్టు సూచిస్తున్నాయి.. ( ఐతే అధికాదాయం పొందుతున్న వారిలో కొవ్వు పదార్థాల వినియోగం పెరుగుతున్నట్టు కూడా సర్వేలు వెల్లడి చేస్తున్నాయి) ఈ పౌష్టికాహార లోపం ముందు గ్రామీణ ప్రాంతాలలో, ఆ తర్వాత పట్టణ ప్రాంతాలలో సైతం బైటపడింది. మనకి ఎక్కువ శక్తిని ఇచ్చేవి తృణధాన్యాలు, పప్పు దినుసులు. మొత్తం పండించే ఆహారధాన్యాలలో 90 శాతం తృణధాన్యాలే. ఒక సగటు గ్రామీణ పౌరుడు పొందే శక్తి లో మూడింట రెండొంతులు వీటిద్వారానే లభిస్తున్నాయి. కాని నయాఉదారవాద కాలంలో ఈ తృణ ధాన్యాల వినియోగం బాగా తగ్గిపోయింది. ఆఫ్రికా దేశాలలో కన్నా, అభివృద్ధిలో బాగా వెనుకబడిన చాలా దేశాలలో కన్నా మన దేశంలో తగ్గిపోయింది. ( పాలు, గుడ్లు, కోడి మాంసం వంటివి ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే మేత గా వినియోగించే తృణధాన్యాలను కూడా లెక్కలోకి తీసుకున్నా) అంతేగాక, గత కొన్ని దశాబ్దాలుగా ఆహారం మీద వెచ్చించే తలసరి వ్యయం వాస్తవ లెక్కల ప్రకారం తగ్గిపోతోంది. (అన్ని ఆహార వస్తువుల మార్కెట్ ధరలపైన వినిమయ ధరల సూచిక లో వచ్చే పెరుగుదల ప్రభావం తగ్గించి లెక్కిస్తే వాస్తవ ధర నిర్ధారించవచ్చు) ఒక పక్క జిడిపి వృద్ధి చాలా ఎక్కువగా నమోదు అవుతున్న దేశంలో ఆహారం మీద వెచ్చించే తలసరి వ్యయం తగ్గిపోవడం చాలా అసాధారణ విషయం. ఆదాయాల్లో అసమానతలు తీవ్రంగా పెరిగిపోవడం, జనాభాలో పౌష్టికాహారాన్ని పొందలేని పేదవారి సంఖ్య పెరిగిపోవడమూ దీనికి కారణంచాలా కాలంనుంచీ ఈ విధంగా పడిపోతున్న పౌష్టికాహార స్వీకరణ గురించి కొందరు ఆర్థిక వేత్తలు చాలా తప్పుడు వాదనలు ముందుకు తెస్తున్నారు. యాంత్రీకరణ ఫలితంగా ఇప్పుడు తక్కువ శక్తి సరిపోతున్నదని, జనాభా వయస్సు పొందిక మారిపోయినందువలన కనీసంగా అవసరమైన శక్తి స్థాయి తగ్గిపోతోందని, ప్రజల రుచులు మారిపోయినందువలన వారు పౌష్టికాహారాన్ని తీసుకోడానికి విముఖంగా ఉన్నారని - ఇలా నానా రకాల పనికిమాలిన వాదనలూ తెస్తున్నారు. అధిక జనాభా కలిగివుండి, జనాభాలో మన మాదిరిగానే వయస్సు పొందిక ఉన్న దేశాలు మన మాదిరిగానే అభివృద్ధి చెందుతున్న చోట్ల మన దేశంలో కన్నా ఎక్కువ యాంత్రీకరణ జరిగినా వారి పౌష్టికాహార స్వీకరణ స్థాయి ఏ మాత్రమూ తగ్గిపోవడం లేదు. పైగా మనకన్నా ఎక్కువ మోతాదులో వారు ఎక్కువ పుష్టికరమైన ఆహారాన్ని తీసుకుంటున్నారు. ఐరాస కు చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఓ) 2019లో విడుదల చేసిన లెక్కల బట్టి( ఇవే ఇప్పటికి లభిస్తున్న తాజా లెక్కలు) భారతదేశంలో తలసరి తృణధాన్యాల వినిమయం171 కిలోలు. ( ఇందులో మనం వినియోగించే పాలు, గుడ్లు, చికెన్ వంటివి ఉత్పత్తి కావడానికి అవసరమైన మేతలో వాడే తృణ ధాన్యాలను కూడా కలిపి లెక్కించారు) ఇదే ఆఫ్రికా ఖండంలో 190 కిలోలు ఉంది. అతి తక్కువ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 205 కిలోలు ఉంది. ప్రపంచ సగటు 304 కిలోలుఉంది. చైనాలో, బ్రెజిల్ లో దానిని మించి 360 కిలోలు ఉంది. ఇక రష్యాలో 407 కిలోలు ఉంది. అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాల్లో 494 కిలోలు ఉంది. యూరపియన్ యూనియన్ దేశాల్లో, అమెరికాలో ఇది 590 కిలోలు! ఇక్కడ గుర్తుంచుకోవలసినది ఒకటుంది. ఎఫ్ఎఓ తనంతట తానుగా లెక్కల్ని తయారు చేయదు. ఆ యా ప్రభుత్వాలు అందించే సమాచారం ఆధారంగానే వివరాలు రూపొందిస్తుంది. కాబట్టి ఈ లెక్కలు తప్పుడు తడకలని చెప్పి మన ప్రభుత్వం తప్పించుకోడానికి కుదరదు. అందుచేత 121 దేశాలకు గాను ప్రపంచ ఆకలిసూచికలో మనదేశం 107వ స్థానంలో ఉండడం ఆశ్చర్యాన్ని కలిగించదు. 2017-18 నాటి జాతీయ శాంపిల్ సర్వే వివరాలను ఆ సంస్థ గతేడాది బహిరంగంగా పోర్టల్ లో అందుబాటులో ఉంచింది. దానిని బట్టి 2011తో పోల్చితే 2017-18 నాటికి వినిమయ వస్తువులమీద, సేవలమీద ప్రజలు చేసే ఖర్చు పడిపోయింది. అంతకుముందు దశాబ్దాలనుండీ పౌష్టికాహారంమీద చేస్తున్న ఖర్చు తగ్గిపోవడం గురించి ముందే తెలిపాను, దానికి అదనంగా అన్ని రకాల ఖర్చూ తగ్గిపోవడం అనేది తోడైంది. ఈ నివేదికను వెంటనే ప్రభుత్వం పోర్టల్ నుండి తొలగించి ప్రజలకు కీలకమైన సమాచారం అందకుండా కప్పిపుచ్చింది. ఇటువంటిఅసాధారణ చర్య గతంలో ఏ ప్రభుత్వమూ చేపట్టలేదు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ ( జనాభాకు సంబంధిచిన శాస్త్రాన్ని అధ్యయనం చేసే సంస్థ) ముంబైలో ఉంది. దాని డైరక్టర్ ను ఇటీవల కేంద్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ సంస్థ అయిదేళ్ళకోసారి జాతీయ స్థాయిలో కుటుంబ ఆరోగ్య పరిస్థితిని సర్వే చేస్తుంది. 2019-21 లో చేసిన 5వ సర్వే వివరాలను ఆ సంస్థ వెల్లడి చేసింది. దాని ప్రకారం 2015-16 నాటి 4వ సర్వేతో పోల్చితే చిన్న పిల్లలకు, మహిళలకు సంబంధించిన ఆరోగ్య సూచికలు గణనీయంగా పడిపోయాయి. ఈ వాస్తవాలు ప్రభుత్వాన్ని తగు చర్యల దిశగా కదిలించాలి. కాని అందుకు భిన్నంగా ఆ వాస్తవాలను బైట పట్టినందుకు కంపెనీ డైరక్టర్ పదవి నుండి సస్పెండ్ అయారు. ఆరోగ్య సూచికలు పతనం కావడానకి అతగాడు ఏ విధంగానూ బాధ్యుడు కాడు. కేవలం వాటిని సేకరించి వెల్లడించడమే అతని బాధ్యత. ఆ వివరాలను గ్రహించి పరిస్థితిని సరిదిద్దడం పోయి ఆ వస్తవాలను తెలియజెప్పినందుకు అతనిపై వేటు వేసింది ఈ ప్రభుత్వం.ఆరోగ్యసూచికలన్నీ కేవలం పౌష్టికాహారం మీదనే ఆధారపడివుండవు. రక్షిత మంచినీటిని అదరికీ అందించడం ద్వారా, రోగాలను వ్యాప్తి చేసే దోమల వ్యాప్తిని కట్టడి చేయడం ద్వారా, పేగులలోనులిపురుగులను నిర్మూలించడం ద్వారా, పారిశుధ్యాన్ని మెరుగపరచడం ద్వారా ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచవచ్చు. చాలా దేశాలలో మాదిరిగానే మన దేశంలో కూడా ఈ విషయాలలో పురోగతి నత్తనడకన సాగుతోంది. ఐతే తక్కిన ఆరోగ్య సూచికలు ఎక్కువగా పౌష్టికాహారం తీసుకోవడం మీదనే ఆధారపడివుంటాయి. అటువంటి ఆహారం దొరకనప్పుడు ఆ సూచికలు దిగజారుతాయి. 4వ కుటుంబ, ఆరోగ్య సర్వే తో పోల్చినప్పుడు 5వ సర్వేలో కూడా ప్రసూతి, శిశు మరణాల రేటు తగ్గడం అనేది కనిపించింది. ( అది గతం కన్నా స్వల్పంగానే తగ్గింది) అదే సమయం లో చిన్న పిల్లలలోను పెద్ద వారిలో కూడా రక్తహీనత బాగా పెరిగిందని నివేదిక వెల్లడించింది. ఈ రక్తహీనత ఇదివరకే బాగా ఎక్కువగా ఉంది. ఇప్పుడు మరింత పెరిగింది. 6 నెలల నుండి 5 ఏళ్ళలోపు చిన్న పిల్లల్లో రక్త హీనత ఉన్నవారు 2015-16 లో 59 శాతం ఉంటే 2019-21 నాటికి 67 శాతానికి పెరిగారు.

# ధాన్యం-ఆధారిత ఇథనాల్ మిశ్రమంపై పునరాలోచన అవసరం

ధాన్యం ఉత్పత్తి నుండి వచ్చే ఇథనాల్ వ్యవసాయ వ్యర్థాలను ఇంధనంగా మార్చడానికి ఉపయోగించబడుతుంది. ఈ ఇంధనాన్ని గ్యాసోలిన్ లేదా డీజిల్‌తో నడిచే ఆటోమొబైల్స్, ట్రక్కులు మరియు ఇతర వాహనాల్లో ఉపయోగించవచ్చు. భారతదేశం 2021-22లో 212.2 మిలియన్ టన్నుల ముడిచమురును దిగుమతి చేసుకోవడానికి దాదాపు %వి%119.2 బిలియన్లను వెచ్చించి, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ముడి చమురు దిగుమతిదారుగా ఉంది. కానీ ముడి చమురుపై ఆధారపడటం అనేది ఆర్థిక మరియు పర్యావరణం రెండింటికీ ఖర్చుతో కూడుకున్నది. దీర్ఘకాలంగా ఆచరణీయమైన జీవ ఇంధనంగా పేర్కొనబడింది, ఇథనాల్ ఇప్పటికే ముడి చమురు ఆధారిత ఇంధనాలైన డీజిల్ మరియు పెట్రోల్ వంటి ఇథనాల్ మిశ్రమంగా ఉపయోగించబడుతోంది. ప్రస్తుతం, పెట్రోల్ ఆధారిత ఉత్పత్తుల కోసం, ఈ ఇథనాల్ మిశ్రమం 10% వరకు ఉంటుంది. 2025 నాటికి ఇథనాల్ మిశ్రమాన్ని పెట్రోల్ ఆధారిత ఉత్పత్తులకు 20% మరియు డీజిల్ ఆధారిత ఇంధనాలకు 5% పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యం సాధించినట్లయితే, మెరుగైన ఇథనాల్ మిశ్రమం ప్రతి సంవత్సరం %×చీ=% 30,000 కోట్ల విలువైన విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేస్తుందని అంచనా వేయబడింది, దేశం యొక్క గాలి నాణ్యత, ఇంధన భద్రతను మెరుగుపరుస్తుందని కాలుష్యాన్ని తగ్గిస్తుందని, అలాగే ఇది రైతు ఆదాయానికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందించి వ్యర్థ వ్యవసాయ ఉత్పత్తులను తగ్గిస్తుందని ప్రభుత్వం భావించినా వాస్తవానికి కథ భిన్నంగా ఉంది. ఇథనాల్ ఉత్పత్తిని పెంచేందుకు కేంద్రం ఆహార వ్యర్థాలు, పంట అవశేషాలను ఉపయోగించాలని చూడాలి . 2025 నాటికి ఇంధనంలో 20 శాతం ఇథనాల్‌ను కలపాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించిన కేంద్రం ఇప్పుడు ఆహారధాన్యాలను, ముఖ్యంగా ఆహార ధాన్యాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నది. డిసెంబర్ 2022 జూన్ 2023 మధ్య ఇథనాల్ తయారీదారులకు 13 లక్షల టన్నుల బియ్యాన్ని సరఫరా చేసిన తర్వాత, స్టాక్‌లను కాపాడుకోవడానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జూలై నుండి తాజా సరఫరాలను నిలిపివేసింది. 135 లక్షల టన్నుల బఫర్ ప్రమాణానికి వ్యతిరేకంగా 2023 ఆగస్టులో ఫుడ్ కార్పొరేషన్ వద్ద 243 లక్షల టన్నుల బియ్యం స్టాక్ ఉన్నప్పటికీ, ఆహార భద్రతా పథకాల కింద బియ్యం వార్షిక ఆఫ్‌టేక్ ఇప్పుడు 350 లక్షల టన్నులుగా ఉంది. ఖరీఫ్ పంట సాధారణంగా ఇన్వెంటరీలను పెంచుతుంది, ఈ సంవత్సరం, నైరుతి రుతుపవనాలు అస్థిరంగా ఉండటం వల్ల వరి ఉత్పత్తిపై సందేహాలు మరియు దాని బఫర్‌లను తిరిగి నింపే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సామర్థ్యంపై సందేహాలు ఉన్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థకు సరిపడా నిల్వలు ఉంచుకోవాల్సిన అవసరాన్ని పేర్కొంటూ ఈ జూన్‌లో ఎఫ్‌సిఐ రాష్ట్ర ప్రభుత్వాలకు బియ్యం అమ్మకాలను నిలిపివేసినందున, ఇథనాల్ సరఫరాను కూడా నిలిపివేయడం న్యాయంగా కనిపిస్తోంది. ఇథనాల్ డిస్టిలరీలకు మొక్కజొన్నను ఉపయోగించవచ్చా అని కేంద్రం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ నిజంగా కావలసింది ధాన్యం-ఆధారిత ఇథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్‌పై పూర్తిగా పునరాలోచించడం. 2021లో నీతి ఆయోగ్ నిపుణుల కమిటీ నివేదికలో ధాన్యం-ఆధారిత ఇథనాల్ మిశ్రమం యొక్క ఆలోచనను నిర్దేశించారు. 20 శాతం పెట్రోలు కలపడం లక్ష్యాన్ని చేరుకోవడానికి, భారతదేశానికి 1,016 కోట్ల లీటర్ల ఇథనాల్ అవసరమవుతుందని లెక్కించింది. చక్కెర పరిశ్రమ సంవత్సరానికి 684 కోట్ల లీటర్ల మాత్రమే ఉత్పత్తి చేయగలదు కాబట్టి, దెబ్బతిన్న ఆహారధాన్యాలు, పంట అవశేషాలు, మొక్కజొన్న మరియు ఎఫ్‌సిఐతో మిగులు బియ్యం వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించి, అన్నింటికీ 165 లక్షల టన్నుల ధాన్యాలు అవసరమని సూచించారు. దెబ్బతిన్న ధాన్యం లభ్యత కేవలం 40 లక్షల టన్నులకు చేరుకోవడంతో, ఎఫ్‌సిఐ వద్ద ఉన్న 'మిగులు' బియ్యం నిల్వల మళ్లింపుపై అంచనా ఎక్కువగా ఉంది. కానీ ఫుడ్ కార్పొరేషన్ సంవత్సరానికి 309 లక్షల టన్నుల మిగులు బియ్యం స్టాక్‌ను తీసుకువెళుతుందనే ఆశావాద ఊహ, వర్షాకాలం పేలవంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోళ్లను తగ్గించడం లేదా సంక్షేమ పథకాలకు అధిక సరఫరాలు వంటి ఆకస్మిక పరిస్థితులలో కారకంగా కనిపించడం లేదు. ఇథనాల్‌కు మిగులు బియ్యం మార్గం ప్రైవేట్ డిస్టిలరీలకు డబుల్-సైడెడ్ స్టేట్ సబ్సిడీ ద్వారా కూడా ఆసరాగా ఉంది. ఈ కార్యక్రమానికి మద్దతుగా, ఎఫ్ సిఐ ఇథనాల్ తయారీదారులకు ?20 కేజీ తగ్గింపు ధరకు బియ్యాన్ని సరఫరా చేస్తుంది, దాని బహిరంగ మార్కెట్ విక్రయ ధర (?30 / కేజీ) మరియు సేకరణ మరియు నిల్వ ధర (?39/కేజీ) రెండింటికీ నష్టాన్ని కలిగిస్తుంది. ) ప్రభుత్వం నిర్దేశించిన ధరకు ఈ ఇథనాల్‌ను ఎత్తివేయడం ద్వారా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చిప్ చేస్తున్నాయి. జనాభా స్థాయిలో పోషకాహారలోపం పేదరికం కారణంగా, ఇథనాల్ మిళితం లక్ష్యాలకు అనుగుణంగా ఇటువంటి విధాన వైకల్యాలకు నైతిక లేదా ఆర్థిక సమర్థనను కనుగొనడం కష్టం. మొక్కజొన్న లేదా మరేదైనా ఆహార పంటకు పివోటింగ్ కాకుండా, ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి ఆహార వ్యర్థాలు మరియు పంట అవశేషాలను ఉపయోగించే 2జి మార్గాన్ని పెంచడానికి కేంద్రం చూడాలి. అటువంటి మూలాధారాల నుండి ఫీడ్‌స్టాక్ పరిమితంగా ఉన్నట్లయితే, బ్లెండింగ్ లక్ష్యాలను తగ్గించాలి. అస్థిరమైన వాతావరణ నమూనాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు తమ ఆహార సామాగ్రిని కాపాడుకోవడానికి బలవంతం చేస్తున్నందున, భారతదేశం కూడా ఆకుపచ్చ ఇంధనం కంటే ఆహార భద్రతకు ప్రాధాన్యతనివ్వాలి.

**డా. యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక.**

# ఏకపక్ష పార్లమెంట్..!

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వం తన ఏకరూప-కార్పొరేట్ ఎజెండాకు మరింత పదును పెట్టి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని మంటకలిపింది. పార్లమెంట్ సమావేశాలు జులై 20న ప్రారంభమై శుక్రవారంతో ముగిశాయి. జనాన్ని భక్షించే, అవస్థలపాల్జేసే, ఇంకా ఇంకా సహజ వనరుల దోపిడీకి ఆస్కారం కలిగించే బిల్లులను ఆమోదింపజేసుకుకోడానికి, ప్రతిపాదించడానికి పార్లమెంట్‌ను మోడీ ప్రభుత్వం ఒక సాధనంగా వాడుకుంది. ఏడెమిది మాసాల్లో సార్వత్రిక ఎన్నికలుండగా ఇప్పుడూ ప్రజల కంటే మతతత్వ-కార్పొరేట్ కార్యాచరణకే నడుంకట్టింది. ఇదే తన అసలు సిసలైన ఎజెండా అని అరమరికలు లేకుండా స్పష్టం చేసింది. ఎగువ, దిగువ సభలు కలిపి 21 బిల్లులు ఈ సమావేశాల్లో ఆమోదం పొందాయి. చట్టరూపం దాల్చిన వాటిలో అత్యంత దుర్మార్గమైనవి అటవీ (సంరక్షణ) చట్టం, గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) చట్టం. ప్రజలతో పర్యావరణంతో సంబంధం లేకుండా ప్రైవేటు పెట్టుబడిదారులు జాతీయ వనరులను దోచుకోడానికి, అడవులపై ఆధారపడ్డ ఆదివాసీల, ఇతర పేదల భూములు లాక్కోడానికి ఈ చట్టాలు బాగా ఉపకరిస్తాయి.



1980 నాటి అటవీ చట్టం ప్రధానోద్దేశం నిర్లక్ష్యపూరిత దోపిడీ నుంచి అడవులను రక్షించడం. 2006లో తెచ్చిన అటవీ హక్కుల చట్టంలో గిరిజనులు, ఇతర సంప్రదాయ అటవీ వాసులకు భూములపై హక్కులు కల్పించేందుకు కొన్ని మినహాయింపులు ఇచ్చారు. ప్రస్తుత చట్టంలో రోడ్లు, మౌలిక సదుపాయాల, వంటి వాటికి అటవీ భూములను స్వేచ్ఛగా తీసుకొనే వెసులుబాటు కల్పించారు. పర్యావరణానికి హాని తలపెట్టి నిరంతర మైనింగ్‌ల ద్వారా వనరులను దోచుకోడానికి వీలుగా సవరణలు చేశారు. బిల్లుల ఆమోదానికి ఏ విధంగా బుల్డోజ్ చేశారంటే కనీసం అటవీ, పర్యావరణ అంశాలపై పరిశీలనకు ఉన్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి బిల్లులపై కనీస సమాచారం ఇవ్వకుండా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ విషయాన్ని కమిటీ ఛైర్మన్ జైరాంరమేష్ చెప్పారు. తాను ఛైర్మన్ పదవిలో ఉండనని ప్రకటించారు. మోడీ ప్రభుత్వం పార్లమెంటరీ నిబంధనలను, సంప్రదాయాలను తుంగలో తొక్కుతోందనడానికి ఈ దృష్టాంతం తిరుగులేని ఉదాహరణ. ఢిల్లీ ప్రభుత్వ పాలనపై కేంద్ర పెత్తనానికి ఉద్దేశించిన ఢిల్లీ సర్వీస్ బిల్లు సమాఖ్య వ్యవస్థపై మోడీ సర్కారు చేసిన దాడి. డేటా ప్రొటెక్షన్ బిల్లు పౌరుల భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తుంది. మల్టీ కోపరేటివ్ సొసైటీల బిల్లు రాష్ట్రాల పరిధిలోని సహకార వ్యవస్థపై కేంద్రం పెత్తనం చేయడానికి ఉద్దేశించినది. బిల్లుల్లో చాలా మట్టుకు మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. అంతా ఏకపక్షం.

మోడీ సర్కారు తీసుకొచ్చిన మరో దుర్మార్గమైన బిల్లు కేంద్ర ఎన్నికల సంఘంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్, సభ్యుల నియామకాలకు సంబంధించినది. పార్లమెంట్ చట్టం చేసే వరకు ఎంపిక కమిటీలో ప్రధాని, లోక్‌సభ ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ (సిజెఐ) ఉండాలని రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. బిల్లులో ఎంపిక కమిటీ నుంచి సిజెఐని ప్రభుత్వం తొలగించింది. కమిటీలో ప్రధాని నామినేట్ చేసిన కేబినెట్ మినిస్టర్‌ను చేర్చింది. ఇసిపై పెత్తనానికే ఈ బిల్లు. అంతేకాదు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానే మూడు కొత్త కోడ్‌లు, సిఆర్‌పిసి పేరును భారతీయ నాగరిక్ సురక్ష సంహిత చట్టం, ఐపిసి పేరును భారతీయ న్యాయ సంహితగా మార్పు, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ పేరును భారతీయ సాక్ష్యాధారాల చట్టంగా మార్చేందుకు చివరి రోజు మూడు బిల్లులు తీసుకొచ్చింది.. రాజద్రోహం అనే పదాన్ని తీసేసి అంతకంటే క్రూరమైన నిబంధనలను జోడించింది. చట్టాలకు హిందీపేర్లు పెట్టడం ఏకరూప సిద్ధాంత అమలులో భాగం. ఆ ముసుగులో పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే, అణచివేతను పెంచే చట్టాలు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరిని స్పష్టం చేస్తుంది. రాజ్యసభలో ఆప్ ఎంపి, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత సస్పెన్షన్ బిజెపి అసహనానికి నిదర్శనం. మణిపూర్‌పై అవిశ్వాస తీర్మానం, ఢిల్లీ బిల్లుపై, ఇంకా ఇతర అంశాలపై ప్రతిపక్ష 'ఇండియా' మోడీ ప్రభుత్వాన్ని ముచ్చెమటలు పోయించడం కొత్త పరిణామం. బిజెపి ఓటమే లక్ష్యంగా 'ఇండియా' కార్యాచరణ బలోపేతం కావాలి. ఇదే ప్రజల ఆకాంక్ష.

## పీర్జాదిగూడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మేడిపల్లి, ఆగస్టు15 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నమ్య నాయక్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 15వ డివిజన్ పరిధిలోని గ్రీన్ ల్యాండ్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ కాలనీ వాసులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా 25వ డివిజన్లోని విహారిక ,శ్రీసాయి నగర్ కమ్యూనిటీ హాల్,సాయి నగర్ కామన్ ,సాయి హిల్స్,క్రాంతి కాలనీ,శ్రీ సాయి ఎంక్లేవ్లో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆయా కాలనీ వాసులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, కౌడే పోచయ్య, అనంతరెడ్డి, మధుసూదన్ రెడ్డి, 25వ డివిజన్లోని కాలనీల అధ్యక్ష,కార్యదర్శులు,పేద్దలు.మహిళలు, 15వ డివిజన్ కాలనీవాసులు ఆర్ పాపయ్య, దేవేందర్ యాదవ్, సుధీర్ భాయ్ మరియు డివిజన్ నాయకులు వెంకటేష్ గౌడ్ యూత్ అధ్యక్షులు సుమిత్ పాల్ రెడ్డి మరియు గ్రీన్ ల్యాండ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## నాటి త్యాగధనుల పోరాట ఫలితమే నేటి స్వాతంత్రం



చేవెళ్ల ఆగస్టు 15 (ప్రజాపాలన): చేవెళ్ల కేంద్రంలో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని చేవెళ్ల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు మన చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు లికొండా విశ్వేశ్వర్ రెడ్డిలి ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచి చేవెళ్ల పార్లమెంటు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరంవారు మాట్లాడుతూ అందరూ త్యాగధనుల ఫలితమే ఈరోజు జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని, మహానీయులను తలచుకోవడం, వారి బాటలో నడిచేందుకు మనమందరం కంకణబద్ధులై ఉండాలని, వారి స్ఫూర్తితో మనమందరంభారతదేశం యొక్క గొప్పతనాన్ని తెలియజేయాలి అన్నారు. నరేంద్ర మోడీని ద్వేషించి మాట్లాడుతూ మోడీ చేస్తున్న సేవలను భారతదేశ గౌరవాన్ని పెంచిన ఘనుడని కొనియాడారు. అనంతరం స్వగ్రామమైన ధర్మసాగరంలో జయలతమ్మ మహిళా అభివృద్ధి కేంద్రంలో జెండాను ఆవిష్కరించి తర్వాత స్థానిక పాఠశాల ఆవరణలో మొక్కలునాటారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు లిదేవర పాండురంగారెడ్డిలి గారు, ప్రధాన కార్యదర్శి లిఅనంత రెడ్డిలి గారు చేగూరి మల్లా రెడ్డి గారు లిధర్మసాగరం సర్పంచ్ పద్మమ్మలి గారు ఉప సర్పంచ్ లిరాజిరెడ్డిలి గారు పరిగి నియోజక వర్గ బిజెపి నాయకులు లిశరత్లి లికుమార్ రెడ్డి గారులి , సీనియర్ నాయకులు లిభీమేందర్ రెడ్డిలి గారు, లివెంకటరామిరెడ్డి గారులి , లిలక్ష్మణ్లి గారు, మరియు %దీజీూ , దీజేవీ;ూదీవూ% నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఎగురవేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్



సికింద్రాబాద్: దక్షిణ మధ్య రైల్వే 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నది . సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ ఆగస్టు 15 ,2023 న జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో రైల్వే సీనియర్ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులుతో పాటు రైల్వే పాఠశాల మరియు రైల్వే కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భములో శ్రీ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ గౌరవ నీయులైన ప్రధాన మంత్రిగారి పిలుపు మేరకు దక్షిణ మధ్య రైల్వేబృందం, వారి కుటుంబాలతో సహా, సకాలములో స్పం దించారనే విషయా న్ని మీతో పంచుకోవడం గర్వంగా ఉందని , "హర్‌ఘర్ తిరంగా" చొరవని హృదయపూర్వకంగా స్వీకరించి అందరూ తమ నివాసాల వద్ద ఎంతో ఉత్సాహంగా జాతీయ జెండాను ఎగురవేయడం ద్వారా తమ దేశ భక్తిని ప్రదర్శించారని ఆయన పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో జోన్ ప్రదర్శించిన అత్యుత్తమ విజయాలను వెలుగులోకి తీసుకొనివస్తూ , వివిధ విభాగాలలో దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ పనితీరును సాధించిందని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో దక్షిణ మధ్య రైల్వే బృందం అమలు చేసిన ఖచ్చితమైన వ్యూహాల ఫలితంగా, దక్షిణ మధ్య రైల్వే మునుపెన్నడూ లేనంతగా అత్యధిక ఆదాయాన్ని సాధించింది. 2023 ఏప్రిల్ -జులై మధ్య దక్షిణ మధ్య రైల్వే స్థూలంగా రూ. 6,697 కోట్లు ఆర్జించింది. ఇది గత సంవత్సరం సాధించిన స్థూల ఆదాయం రూ. 5,909 కోట్లు కంటే ఎక్కువ. సరకు రవాణా మరియు ప్రయాణీకుల రంగాలలో రికార్డు స్థాయి ఆదాయం వల్ల ఈ అత్యున్నత వృద్ధి సాధ్యమైనది. సమర్థవంతంగా రవాణా అవసరాలు తీర్చడం ద్వారా జోన్ 2023 ఏప్రిల్ - జులై కాలంలో 45.49 మిలియన్ టన్నుల సరుకు రవాణా లోడింగ్ సాధించడంతో రూ. 4,463 కోట్ల ఆదాయం సాధ్యమైంది. అదే విధంగా 92 మిలియన్ల ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చి రూ. 1,937 కోట్ల ఆదాయంతో గుర్తించదగిన విజయాన్ని నమోదుచేసుకుందని ఆయన తెలియజేశారు . భద్రతా అంశానికి ప్రాధాన్యతనిస్తూ, అన్ని కార్యకలాపాలలో భద్రతకు అత్యంత ప్రాధాన్యతగా కొనసాగుతుందని శ్రీ అరుణ్ కుమార్ జైన్ పేర్కొన్నారు. మానవ రహిత లెవెల్ క్రాసింగ్‌లన్నింటినీ తొలగించిన తర్వాత, జోన్ లో మానవ సహిత లెవల్ క్రాసింగ్‌లను క్రమేణా తొలగించే పనిని చేపట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది మానవ సహిత ఎల్ సి లు తొలగించి వాటి స్థానంలో ఆర్.యూ.బీ లేదా ఆర్.ఓ.బీలు నిర్మించడం జరిగింది. ట్రాక్‌లను బలోపేతం చేయడానికి, పెద్ద ఎత్తున నిర్వహణ కార్యకలాపాలు చేపట్టడంతో దాదాపు 196 కిలోమీటర్ల ట్రాక్ పునరుద్ధరణ జరిగింది. స్వదేశీపరిజ్ఞానంతో రూపొందించిన ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ-కవచ్ - 1,465 కి.మీల వరకు విస్తరించబడిందని ఆయన తెలియజేశారుచివరగా, శ్రీ అరుణ్ కుమార్ జైన్ దక్షిణ మధ్య రైల్వే టీమ్ ని అభినందించారు. ప్రస్తుతం ఉన్న సానుకూల పని వాతావరణం జోన్ యొక్క పెద్ద ఆస్తులలో ఒకటి అని అన్నారు. భారతీయ రైల్వేలలో అత్యుత్తమ పనితీరును కనబరుస్తున్న జోన్‌లలో ఒకటిగా సంపాదించిన ఖ్యాతి మనపై మరింత బాధ్యతాయుత భావాన్ని పెంపొందించాడమే కాకుండా, మరింతగా శ్రమించే దిశగా మనల్ని ప్రేరేపిస్తున్నది. మనమంతా మరింత మెరుగైన నిబద్ధత మరియు అచంచలమైన అంకితభావం కలిగిన జట్టుగా కృషిచేస్తే దక్షిణ మధ్య రైల్వే కీర్తి పతాకం అత్యున్నత స్థాయిలో గర్వంగా రెపరెపలాడుతుందని తెలియజేశారు

## జాతీయ జెండా ఆవిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయులు

**ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇచ్చామని, వారికోసం ఆగామని హెచ్ఎం వివరణ**



బోనకల్, ఆగస్టు 15 ప్రజా పాలన ప్రతినిధిబీ జాతీయ జెండా ఆవిష్కరించడంలో బోనకల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం వహించారని పలువురు చర్చించుకున్నారు.దేశ ప్రజలు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న స్వాతంత్ర దినోత్సవ రోజును జాతీయ జెండాను ఎగరవేయటంలో ఓ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంఘటన మండల కేంద్రంలోని బోనకల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగింది. సాధారణంగా ఎర్రకోటపై జాతీయ జెండా ఆవిష్కరణ జరిగిన తర్వాత దేశంలో మరెక్కడా జాతీయ జెండాను ఆవిష్కరించకూడదు. అదేవిధంగా మండల స్థాయిలో తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ తర్వాత మండలంలో మరి ఎక్కడ జాతీయ జెండా ఆవిష్కరణ చేయకూడదు. తహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకల్లా తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కానీ 9 గంటలకల్లా ఎగరవేయాల్సిన జాతీయ జెండాను బోనకల్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటల నాలుగు నిమిషాలకు హెచ్ఎం పి రత్నకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం విశేషం. మండల వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాలలో ప్రభుత్వం పాఠశాలలో 9 గంటల లోపే జాతీయ పతాకాల ఆవిష్కరణ పూర్తయింది. బోనకల్ ఉన్నత పాఠశాలలో మాత్రం జాతీయ జెండా ఆవిష్కరణలో ఒక సమయం అనేది పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఈ విషయంపై హెచ్ ఎం రత్నకుమారిని వివరణ కోరగా గ్రామ ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించామని వారికోసం ఆగామని, వారు ఆలస్యంగా రావటం వలన జాతీయ జెండాను ఆలస్యంగా ఎగరవేశామని తెలిపారు. 9 గంటలలోపే జాతీయ జెండా ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని స్థానిక ప్రజాప్రతినిధుల కోసమే వేచి ఉన్నామని తెలిపారు.తాము జాతీయ జెండా ఆవిష్కరణలో నిర్లక్ష్యంగా వ్యవహరించలేదన్నారు.

## తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచింది

**రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ**



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందని, రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందజలో ఉందని రాష్ట్ర హోం శాఖ మాత్యులు మహమ్మద్ మహమూద్ అలీ తెలిపారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు, అనంతరం మంత్రి జిల్లా ప్రజలకు అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి వివిధ శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదికను క్లుప్తంగా వివరించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను మంత్రి సన్మానించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా శకటాలు ప్రదర్శించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సందర్శించి పరిశీలించారు. వేడుకల సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, డిఆర్ఓ నగేష్, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటి పోరాట ఫలితమే నేటి: స్వాతంత్రం



చేవెళ్ల ఆగస్టు 15 (ప్రజాపాలన ): చేవెళ్ల కేంద్రంలో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని చేవెళ్ల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు మన చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు లికొండా విశ్వేశ్వర్ రెడ్డిలి ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచి చేవెళ్ల పార్లమెంటు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరంవారు మాట్లాడుతూ నాటి ఎందరో పోరాట ఫలితమే ఈరోజు జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని, అన్నారు. ప్రాణాలను త్యాగం చేసిన మహానీయులను తలచుకోవడం, వారి బాటలో నడిచేందుకు మనమందరం కంకణబద్ధులై ఉండాలని, వారి స్ఫూర్తితో మనమందరంభారతదేశం యొక్క గొప్పతనాన్ని తెలియజేయాలి అన్నారు. నరేంద్ర మోడీని ద్వేషించి మాట్లాడుతూ మోడీ చేస్తున్న సేవలను భారతదేశ గౌరవాన్ని పెంచిన ఘనుడని కొనియాడారు.అనంతరం స్వగ్రామమైన ధర్మసాగరంలో జయలతమ్మ మహిళా అభివృద్ధి కేంద్రంలో జెండాను ఆవిష్కరించి తర్వాత స్థానిక పాఠశాల ఆవరణలో మొక్కలునాటారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు లిదేవర పాండురంగారెడ్డిలి ప్రధాన కార్యదర్శి లిఅనంత రెడ్డిలి చేగూరి మల్లా రెడ్డి లిధర్మసాగరం సర్పంచ్ పద్మమ్మ ఉప సర్పంచ్ లిరాజిరెడ్డి పరిగి నియోజక వర్గ బిజెపి నాయకులు లిశరత్లి లికుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు లిభీమేందర్ రెడ్డిలి వెంకటరామిరెడ్డి లక్ష్మణ్ మబీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## మహానుభావుల కృషి, పోరాటాల ఫలితమే భారత స్వాతంత్ర్యం



మంచిర్యాల బ్యూరో ఆగస్టు 15, ప్రజాపాలన: ఎందరో మహానుభావుల కృషి, పోరాటం, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా 1947వ సంవత్సరంలో భారత దేశానికి స్వాతంత్ర్య సాధించుకున్నామని, స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకిక రాజ్యం, శాంతి, అహింసల ప్రాతిపదికపై లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన వేడుకలు అంబరాన్ని అంటాయని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు బి. రాహుల్, సబావత్ మోతిలాల్, జిల్లా పరిషత్ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య లతో కలిసి పాల్గొన్నారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రత్యేక వాహనంలో పరేడ్ గ్రౌండ్ లో పర్యటించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. , వేడుకలను పురస్కరించుకుని వివిధ శాఖల్లో చేపట్టిన అభివృద్ధి తెలుపుతూ అధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనలు, స్టాల్ లను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనులందరికీ జోహార్లు అర్పించారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశం అన్ని రంగాలలో విప్లవాత్మకమైన అభివృద్ధిని సాధిస్తూ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటూ పురోగమిస్తున్న తరుణంలో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని, నెహ్రూ ఆశించిన నవభారతాన్ని, భారత రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశించిన సమసమాజాన్ని నిర్మించేందుకు ప్రతి భారతీయుడు నడుం బిగించాలని కోరారు.

**అభివృద్ధి, సంక్షేమం తో జిల్లా అభివృద్ధి**

సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశయాలకు, అభిప్రాయాలకు దక్కిన అపురూప కానుక మంచిర్యాల ప్రత్యేక జిల్లా ఏర్పాటు అని అన్నారు. ప్రభుత్వ అధికారులు నిరంతరం జిల్లాలో పర్యటిస్తూ సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు చేరువ చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో 2016 సంవత్సరంలో 1,37,887 ఎకరాల విస్తీర్ణం ఉన్న పంట సాగును 2023 సంవత్సరానికి 4,45,429 ఎకరాలకు పెంచడం జరిగిందని తెలిపారు.

**జిల్లా అభివృద్ధికి పునరంకితం కావాలి**

జిల్లాలో సింగరేణి, రోడ్డు, రైలు, రవాణా వ్యవస్థ, జిల్లాలో గల నీటిపారుదల వనరులు జిల్లా అభివృద్ధిలో ప్రత్యేక భూమిక పోషిస్తున్నాయి. జిల్లాలో గల గూడెం శ్రీ సత్యనారాయణస్వామి, వేలాల శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయాలు, ఎల్లంపల్లి జలాశయం ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరుచనున్నాం. జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికార యంత్రాంగానికి, పోలీసు శాఖ వారికి ధన్యవాదాల తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాకు సంబంధించిన వార్తలను నిరంతరం ప్రజలకు చేరవేస్తున్న సమాచార శాఖ సిబ్బందికి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపిన ఆయన జిల్లా అభివృద్ధిలో భాగం పంచుకుంటున్న ప్రతి ఒక్కరూ బంగారు తెలంగాణ సాధనకు, జిల్లా అభివృద్ధికి పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పైలట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి నేతలు పోరాటం చేసి సాధించుకున్న ఈ రోజున ఆగస్టు 15 రోజున జాతీయ పతకమును ఎగురవేసి పండుగను జరుపుకోవడం జరుగుతుందని తాండూర్ శాసన సభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి అన్నారు. జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొని ప్రసంగించారు. మీ ఆశీస్సులతో గణతంత్ర దినోత్సవం రోజున కూడా జాతీయ జాతీయ పథకాన్ని ఎగురవేసి గుణకంతో దినోత్సవాన్ని జరుపుకోవాలని ఆయన కోరారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులపై పోరాటం చేసి తరిమికొట్టి సాధించుకున్న రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకున్నామని అదేవిధంగా మా తెలంగాణ ప్రాంత వాసులం తెలంగాణ కోసం పోరాటం చేసి తెలంగాణను సాధించుకొని పాలన చేస్తున్న సందర్భంగా ప్రజల సుఖ సందర్భంగా ఉన్నారుగా అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్న ఘనత మన తెలంగాణ వాసులకు దక్కిందని ఆయన అన్నారు.దీని ద్వారా ప్రజల సుఖశాంతులతో ఉన్నారని ఆయన అన్నారు. మున్సిపల్ చైర్మన్ స్వప్న మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం నాడు పథకాన్ని ఎగరవేసి జాతీయ పథకాన్ని ఎగురవేసి ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవాలని ఒకరి విషయాన్ని అన్నారు మున్సిపల్ వైస్ చైర్మన్ దీప నర్సింలు మాట్లాడుతూ దినోత్సవం సందర్భంగా మహానుభావులను గుర్తుచేసుకొని మనం ఈ పండుగను జరుపుకోవడం సంతోషకర పరిణామం అని అన్నారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ విట్టల్ నాయక్ మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉండి జరుపుకునే పండుగ పంద్రాగస్టు అని పండుగను అందరూ పేదలు గొప్పలు అందరు జరుపుకోవడం సంతోషకర విషయం అని అన్నారు. కార్యక్రమంలో పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు అప్పునయుం నాయకులు నర్సింలు దేవాలయ కమిటీ చైర్మన్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు. ఇంతకుముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరు మున్సిపల్ కార్యాలయంలో స్వప్న పరిమళ, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ మండల ప్రజా పరిషత్ అనిత మండల ప్రజా కార్యాలయం ముందు ఏ విధంగా బషీరాబాద్ యాలాల పెద్దెములు మండలాల్లో ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఆ యొక్క చైర్మన్లు సర్పంచ్ కార్యాలయాల ముందు సర్పంచులు ఎంపీటీసీలు జాతీయ పథకం ఎగరవేసి జాతీయ గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు సందర్భంగా ఏర్పాటు చేసి గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలువురు ప్రసంగించారు.

## నిరుపేదలకు ఆర్థిక సాయం అందించిన చైర్మన్ శ్రీనివాసరావు



తల్లాడ, ఆగస్టు 15 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని కొత్త వెంకటగిరి గ్రామంలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నిరుపేదలకు, వృద్ధులకు విజయ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ దొబ్బల శ్రీనివాసరావు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సంస్థను ఏర్పాటు చేసి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో వీటిని పంపిణీ చేసినట్లు తెలిపారు. గత రెండేళ్లుగా తమ సేవా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. అనంతరం చైర్మన్ దొబ్బల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ దిరిశాల నరేష్, గ్రామ పెద్దలు దిరిశాల వెంకట నరసయ్యలను గ్రామస్తులు శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగునూరు రవి, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్లో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మేడిపల్లి, ఆగస్టు15 (ప్రజాపాలన ప్రతినిధి): 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పోలీస్ అధికారులు మల్కాజిగిరి ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ గోవిందరెడ్డిలు పాల్గొని మహాత్మగాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులతో కలిసి ఏసీపీ నరేష్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత దేశ స్వాతంత్ర్య కోసం పోరాడిన మహనీయులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతుల వెంకటరామిరెడ్డి, కార్యనిర్వాహణ అధ్యక్షులు వేముల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కూకుట్ల నరోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులు మాదిరాజు సురేష్ కుమార్, ఏవీ శ్రీధర్ రావు, కోశాధికారి రెడ్డిమల్ల యాదగిరి గౌడ్, సంయుక్త కార్యదర్శులు శివాజీ, శేఖర్, దాసరాజు, సలహాదారులు చంద్రమౌళి, సురేష్, శ్రీశైలం, వడ్డేపల్లి కిషోర్, జర్నలిస్ట్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓం ఆదిత్య స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



ఏన్కూరు, ఆగస్టు 15 (ప్రజాపాలన న్యూస్): ఏన్కూర్ మండలం తిమ్మరావుపేట గ్రామంలో ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ఆధ్వర్యంలో గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వాతంత్ర్య అమరవీరులకు జోహార్లు అనే నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి అందరిని చైతన్య పరిచారు. తొలుత వేడుకల్లో భాగంగా జాతీయ జెండాలు స్కూల్ చైర్మన్ దాసరి రమేష్ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోవిందపురం ఎల్ గ్రామంలో బిఆర్ఎస్, సిపిఎం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన సర్పంచ్ ఉమ్మినేని బాబు**



బోనకల్, ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోనీ గోవిందపురం ఎల్ గ్రామంలో బిఆర్ఎస్ సిపిఎం పార్టీల నుండి సుమారు 15 కుటుంబాలు మంగళవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలియజేశారు. సర్పంచ్ ఉమ్మినేని బాబు పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు కోసూరు పుల్లయ్య,ఓసూరి అశోక్, చాపలమడుగు రాకేష్ , గోపాలరావు, దొంతుబోయిన వెంకట్రావు, నరుకుల మాధవరావు, పుచ్చకాయల కృష్ణ, గోవిందు, కన్నె పోగు రంజిత్ పాల్గొన్నారు.

## చేవెళ్ల లో ఘనంగా 77వ స్వతంత్ర వేడుకలు



చేవెళ్ల ఆగస్టు15, (ప్రజాపాలన):77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను చేవెళ్ల మండలం కేంద్ర లోని కార్యాలయాల్లో ఎమ్మెల్యే కాలే యాదయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చేవెళ్ల నియోజకవర్గం ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు.దేశ భవిష్యత్తు కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన పోరాటయోధులను ఎన్నటికీ మరిచిపోవద్దని తెలిపారు.కుల, మత, ప్రాంతాలకు అతీతంగా.. ఐక్యంగా.. అన్నదమ్ముల్లా కలిసి ఉండలిని కోరారు. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వ అధికారులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 15, ప్రజాపాలన :భారత 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు , కార్పోరేట్ విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. స్వాతంత్ర్య సమర యోధులను గుర్తుచేసుకున్నారు. జిల్లా కేంద్రం లో జాతియ పతాకాలు రెపరెపలాడగా విద్యార్థుల ర్యాలీ లతో, దేశభక్తి నినాదాలతో హోరెత్తించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాల్లో జాతియ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జన్నారం బస్టాండ్ ఆవరణలో వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య మూడు రంగుల జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి మహమ్మద్ హాషన్, రాష్ట్ర సలహాదారులు మగ్గిడి తిరుపతి, జన్నారం మండల ప్రధాన కార్యదర్శి దుమ్మల ఎల్లయ్య, మర్రిపల్లి అంజన్న, మామిడి విజయ్,సింహరాజు, రవి, భూతం శీను వివిధ గ్రామాల కార్మికులు పెద్దలు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో ని అండర్ బ్రిడ్జి దగ్గర గగ్గురి రాజన్న అధ్యక్షతన(ఓడ) వాడ బలిజ సేవా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఏరోళ్ల మల్లయ్య జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బోడెంకి మహేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో మహానుభావులు జీవితాలను త్యాగం చేయడం వల్ల స్వాతంత్రం వచ్చిందని అన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ఆధ్వర్యంలో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. రాజేశ్వర్ నాయక్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య భారతావనిని సాధించడానికి ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. స్వతంత్ర భారతంలో హరిత విప్లవ ప్రాముఖ్యతను మరియు శాస్త్రవేత్తల పరిశోధన ఫలితంగా భారతదేశం స్వయం సమృద్ధిని సాధించగలిగింది అని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. భవిష్యత్తులో వ్యవసాయ సాంకేతికతను రైతులకు మరింత చేరువచేసే విధంగా కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రణాళిక రూపొందించుకుని రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యంతో ముందుకు సాగుతుందని తెలియచేశారు. కార్ర్యమంలో కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి బోధనా మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



బోనకల్, ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వివిధ శాఖల కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై బీ సాయికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, రెవిన్యూ కార్యాలయంలో తాసిల్దార్ అనిశెట్టి పున్నాం చందర్ ,స్నేహంజలి మండల సమైక్య కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు బానోత్ సోనీ,కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపాల్ ,గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ సైదా నాయక్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నళిని శ్రీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ స్రవంతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ కుమార్, తాసిల్దార్ పున్నమ్ చందర్, డిప్యూటీ తాసిల్దార్ సంఘ శ్వేత, జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, మండల వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, ఎంపీ ఓ వ్యాకరణ సుబ్రహ్మణ్య శాస్త్రి, ఏపీవో బసవోజ్ కృష్ణకుమారి, గిర్ధవర్ గుగులోతు లక్ష్మణ్, సత్యనారాయణ, స్నేహాంజలి మండల సమైక్య ఏపిఎం యుద్దనపూడి పద్మలత,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, టిడిపి మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, వైయస్సార్సీపి మండల అధ్యక్షులు షేక్ మౌలాలి, మండల రైతు బంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆందోల్ డివిజన్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ 15 ఆగస్టు ప్రజాపాలన: హర్ ఘర్ కి తిరంగా.... నినాదంతో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు కనువిందుచేశాయి. సంగారెడ్డి జిల్లా ఆందోల్ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ క్రాంతి కిరణ్ ఆద్వర్యంలో 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎంఎల్ఎ క్రాంతి కిరణ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఆందోల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బాలయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆందోల్ పంచాయతీ రాజ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయ ఆవరణలో అంజయ్య తాల్క జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డివిజన్ అకౌంట్స్ ఆఫీసర్ గట్టు రవిందర్, టి.మొగులయ్య అసిస్టెంట్ ఇంజనీర్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీస్ సబార్డినేట్లు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగరవేసిన సర్పంచ్ మారెళ్ళ మమత..



తల్లాడ, ఆగస్టు 15 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత చేతులమీదుగా ఎగరవేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. అటువంటి మహానుభావుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ వేణు, ఉపసర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, ఎంపిటిసి గోవిందు విజయమ్మ, వీడీసీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, ఎల్లంకి వెంకటయ్య, దుగ్గినేని గోపయ్య, గుమ్మా వలరాజు, వార్డు మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్వేద స్కూల్ విద్యార్థుల కు ఆర్థిక సాయం



చేవెళ్ల: (ప్రజాపాలన): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం పర్వేద గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గత సంవత్సరం 10వ తరగతి లో అధిక జిపిఏ సాధించిన భార్గవి,అక్షిత,రాఘవి,గాయత్రి విద్యార్థులకు భాగయ్య ట్రస్ట్ చైర్మన్ సురేందర్ గౌడ్, సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ లు ఆర్థిక సాయం చేయడం జరిగింది.బాగయ్య ట్రస్ట్ చైర్మన్ సురేందర్ గౌడ్ ప్రతి సంవత్సరం అధిక జిపిఏ సాధించిన విద్యార్థుల కు ఆర్థిక సాయం చేయడం విద్యార్థుల తల్లీ దండ్రులు ఏంతో సంతోషం వ్యతం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి. పాఠశాల చైర్మన్ మల్లేష్.ఎంపిటిసి వెంకటరెడ్డి. ఉపసర్పంచ్ ఎల్లయ్య.సాహితి సమితి సభ్యులు అనంతకిషన్ రావు. ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి. శ్రీనివాస్ చారీ.రాజు. సిద్దేశ్వర్. కవిత. కాంచన. సీఆర్పి రాజశేఖర్. తదితరులు పాల్గొన్నారు.

## లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ను అభినందించిన న్యాయమూర్తి



మంచిర్యాల టౌన్, ఆగష్టు 15, ప్రజాపాలన : చెన్నూరు నియోజకవర్గం క్యాతన్ పల్లి మున్సిపాలిటీకి చెందిన అడ్వకేట్, రాజలింగు మోతె కు లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుండి ఉత్తమ సామాజిక, మానవ హక్కుల కార్యకర్త అవార్డు పొందినందుకు చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జి చల్లూరి సంపత్ కుమార్ తోపాటు పలువురు సీనియర్ అడ్వకేట్స్ అభినందించారు. మంగళవారం చెన్నూరు కోర్టు పరిధిలో న్యాయమూర్తి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ అవార్డు చాలా గొప్పదన్నారు ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు. అడ్వకేట్స్ సోషల్ ఇంజనీర్స్ అని, సామాజిక కార్యక్రమాలలో ప్రతి అడ్వకేట్ పాల్గొనాలని, మానవ హక్కులు, బాధ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి మల్లేశం గౌడ్ సీనియర్ అడ్వకేట్ ఏ. రాంబాబ్ కోర్టు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దొరల చేతిలో బందీ అయిన...

# తెలంగాణను కాపాడుకుందాం..

### సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



మధిర రూరల్ ఆగస్టు 15 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక మల్లు భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు స్వతంత్రం రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ దొరల చేతిలో బందీగా మారిందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉన్నదని, సిఎల్పీ నేత మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళ వారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మధిరలోని క్యాంపు కార్యాలయంలో అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణుల నడుమ ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా వెనుక బాటుకు గురైన తెలంగాణ అభివృద్ధికి ఈ ప్రాంత సంపదను వనరులను ప్రజలకు దక్కాలన్న ఆశయంతో ప్రజల ఆకాంక్షను అనుగుణంగా నాటి యూపీఏ ప్రభుత్వం సోనియా గాంధీ నేతృత్వంలో రాష్ట్ర ఏర్పాటు చేసిందన్నారు. ప్రజలు ఆశించిన ఆకాంక్షించిన దానికి భిన్నంగా తిరిగి తెలంగాణ మరోమారు దొరల చేతిలో బందీగా మారిందని అన్నారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో దేశంలో రాష్ట్రంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, వ్యవసాయ రంగాన్ని రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి ఆనాటి కాలమాన పరిస్థితులు, ప్రభుత్వ ఆదాయాల కు అనుగుణంగా ప్రజల కు కావలసిన రీతిలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను అమలు చేసి పాలనుకొనసాగించిందని అన్నారు. అలాగే ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేసన్తా పరిశ్రమల అభివృద్ధికి కృషి జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగుతున్న రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను వర్తింప చేశామని అన్నారు అమ్మహస్తం ద్వారా పేద వర్గాలకు తొమ్మిది రకాల నిత్యవసరాలను రేషన్ షాపుల ద్వారా అందించామని అన్నారు. రాష్ట్రంలో తాను చేపట్టిన పీపుల్స్ పాదయాత్ర ద్వారా తన దృష్టికి వచ్చిన సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసి పరిష్కరించే దిశగా మెడలు వంచి పనులు చేపిస్తున్నామని పేర్కొన్నారు.దొరల చేతిలో బందీఅయిన తెలంగాణను కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్న ఆయన, ప్రజల సహకారంతో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రజలు ఆకాంక్షించిన విధంగాసామాజిక తెలంగాణ ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు.వచ్చే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వారు తెలిపారు అదే విధంగాతెలంగాణ వచ్చిన ఈ 10 సంవత్సరాలలో రాష్ట్రంలో ఏమీ సాధించలేదు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది .బిఆర్ఎస్ ప్రభుత్వంరాష్ట్ర ప్రజలను తాకట్టుపెట్టి 5 లక్షల కోట్లు అప్పు తెచ్చింది ఈ ప్రభుత్వం.తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వల్లే రాష్ట్రంలో ఇళ్లు, పెన్షన్లు,దళిత బంధు ఇస్తున్నారుఎన్నికల సమయంలో ప్రజలకు టీఆర్ఎస్ వేసే గాలం నుండి తప్పించుకోవాలి.కాళేశ్వరం ప్రాజెక్ట్ నుండి చుక్క నీరు కూడా అదనంగా అందటం లేదురైతులను టీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుంది.రైతుబంధు పేరుతో రైతులకు సంబంధించి అన్ని సబ్సిడీలను ఎత్తివేసిందితెలంగాణ సంపద రాష్ట్ర ప్రజలకే చెందాలినాయకులకు కాదు. వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## కోట వెంకట్ కృష్ణవిజయశాంతి ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



మధిర రూరల్ ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో దెందుకూరు గ్రామం సర్పంచ్ కోటా వెంకట్ కృష్ణ విజయశాంతి ఆధ్వర్యంలో 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, దెందుకూరు గ్రామ సర్పంచ్ కోట వెంకట్ కృష్ణ విజయశాంతి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకలను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు చేసిన త్యాగాలవల్ల మనమంతా స్వాతంత్ర్య ఫలితాలు అనుభవిస్తున్నామని, వారు ఆశించినట్లు జాతి,కుల,మత భేదాలు లేకుండా దేశప్రజలందరూ ఐకమత్యంగా సోదరభావంతో మెలగాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి కోట వెంకట కృష్ణ విజయశాంతి 77 మొక్కలు నాటినారు అనంతరం గ్రామ రిటైర్డ్ ఉపాధ్యాయులు చుంచు సత్యనారాయణ ని సాల్వాలతో గ్రామ సర్పంచ్ దంపతులు మరియు గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ గ్రామ కార్యదర్శి వేమిరెడ్డి అనూష ఉప సర్పంచ్ తీర్థాల కమలకుమారి పాలకమండలి సభ్యులు. గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు సొసైటీ సీఈవో మరియు సొసైటీ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## భరత్ విద్యా సంస్థలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మధిర ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానికభరత్ విద్యా సంస్థల ప్రాంగణంలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యా సంస్థల డైరెక్టర్ వెంకట్ రెడ్డి,కరస్పాండెంట్, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం జాతీయ జెండాను ఎగరవేసి దేశ స్వతంత్రం కోసం వివిధ సేవలు అందించిన పలువురు స్వాతంత్ర సమరయోధుల సేవలను గురించి కొనియాడారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,డీన్ రవీందర్ రెడ్డి,ఉమా,స్రవంతి,నాగరాజు,అజీమ్, గణేష్,పాషా,స్నేహిత, త్రివేణి, శశికళ, రాజేశ్వరి,లావణ్య,శిల్ప,రాజ్యలక్ష్మి, పద్మావతి,ప్రశాంతి,సీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ స్వాతంత్రం దినోత్సవ వేడుకలు



మధిర రూరల్ ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ స్వాతంత్రం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన అధికారులు తహసిల్దార్ కార్యాలయం నందు ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.జాతీయ జెండా ను ఆవిష్కరించిన తాసిల్దార్ స్వామి సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సిఐ వసతి కుమార్ టౌన్ ఎస్సై రూరల్ ఎస్సై గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్ కోర్టు ఆవరణలో కోర్టు జడ్జి. ఎక్సైజ్ కార్యాలయంలో ఎస్సై ఫైర్ ఆఫీస్ కార్యాలయంలో ఫైర్ ఆఫీసర్ ఎస్సై పంచాయతీరాజ్ కార్యాలయంలో ఏయ్ ఐబి కార్యాలయంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మున్సిపల్ ఆఫీస్ మున్సిపల్ చైర్మన్ అగ్రికల్చర్ కార్యాలయంలో ఏడి మార్కెట్ యార్డ్ లో చైర్మన్ లేబర్ ఆఫీస్ కార్యాలయంలో అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా 77 స్వాతంత్రం వేడుకలు ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించారు గాంధీ మహాత్మానికి చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ వారి అడుగుజాడల్లో మనం అందరం వారి సేవ చేస్తూ మనం వారి స్ఫూర్తితో మనందరం నడవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖఅధికారులుఅందరూ పాల్గొన్నారు

## స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న జడ్పిటిసి నిత్య నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ప్రజా పాలన ప్రతినిధి: రంగా రెడ్డి జిల్లా పరిషత్ ఆవరణలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి , జిల్లా పరిషత్ సీఈవో దిలీప్ కుమార్ , వివిధ మండలాల జడ్పిటిసిలు ,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవి అకాడమీ మిలీనియం స్కూల్ నందు ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మధిర ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానికజీవీ అకాడమీ విద్యార్థులచే 76 అడుగుల జాతీయ పతాక ప్రదర్శన ర్యాలీనీ ప్రారంభించిన ఐపీఎస్, మున్సిపల్ చైర్ పర్సన్.విద్యార్థుల దేశభక్తిని పెంపొందించేందుకు భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాల పూర్తిచేసుకుని, 77 వ స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో విద్యార్థులచే మధిర పట్టణంలో 76 అడుగుల జాతీయ పతాకాన్ని ప్రదర్శన ర్యాలీని స్కూల్ యాజమాన్యం విద్యార్థులచే నిర్వహించింది. ఈ జాతీయ పతాక ప్రదర్శన ర్యాలీని ట్రైనీ ఐపీఎస్ అధికారి అవినాష్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత ప్రారంభించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన సిపిఎం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు

ఇబ్రహీంపట్నం ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి: భూమి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రారంభించి దొరల గడిలను గడగడలాడించి పేద ప్రజలకు భూమిని



పంచిన తెలంగాణ వీర వనిత కామ్రేడ్ మల్లు స్వరాజ్యం గారి జ్ఞాపకార్థ ట్రస్ట్ ద్వారా చెన్నారెడ్డి కూడా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే పేద విద్యార్థులు వారి చేతులలో పాఠ్యపుస్తకాలను పట్టుకొని వెళ్లడం గమనించిన సిపిఎం పార్టీ, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు ఈరోజు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఎం పార్టీ, డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్పిటిసి పగడాల యాదయ్య హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి %=%.స్వామి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పగడాల వెంకటేష్ సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి అంతటి చంద్రయ్య, శాఖ కార్యదర్శులు బెల్లీ పాండు, రామావత్ మోతిలాల్, గ్యార సబిత, డివైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు పగడాల ప్రహ్లాద, సిపిఎం పార్టీ గ్రామ నాయకులు మరియు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ,వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్రం దినోత్సవ వేడుకలు



మధిర ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ పార్టీ కార్యాలయంలో, జాతీయ జండాను ఆవిష్కరించిన అనంతరం మహాత్ముని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఏలూరి నాగేశ్వరరావు, మాట్లాడుతూ ప్రతి యొక్క భారతీయుడు మహాత్ముని ఆశయాలకు ఆయన స్ఫూర్తితో మనమందరం నడవాలని వారు తెలిపారుఈ కార్యక్రమం లో పెరుమాళ్ళపల్లి విజయరాజు చిలువేరు సాంబశివరావులి, , లిపాపట్ల రమేష చంద్రశేఖర్ రెడ్డి,లి జిల్లా కార్యవర్గ సభ్యులు, లికుంచం కృష్ణారావులి, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు

## బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ చేరికలు

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మధిర ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిసురం శెట్టి కిషోర్, మిరియాల వెంకట్ రమణ గుప్తాలి జాతీయ జండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ200 సంవత్సరాలకు పైగా బ్రిటీష్ నిరంకుశత్వ పాలన బారి నుండి విముక్తి తర్వాత ప్రారంభమైన స్వాతంత్ర్యం ప్రతి భారతీయునికి ఒక తీపి గుర్తు. 1947 ఆగస్టు 15వ తేదీన భారతదేశం బ్రిటిష్ వలసవాదం నుండి స్వతంత్రంగా ప్రకటించబడింది మరియు నియంత్రణ అధికారాలు దేశ నాయకులకు అప్పగించారు. స్వాతంత్ర్యం కోసం జరిగిన సుదీర్ఘ పోరులో త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు ప్రతీక ఈ రోజు. ఎందరో ప్రాణాలు అర్పించి సాధించుకున్న స్వతంత్రయం కోసం మన వంతుగా సగర్వంగా, ఆనందంగా ఈ రోజుని నిర్వహించుకుంటునం వారు తెలిపారుఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు,,మున్సిపల్ కౌన్సిలర్ కోన ధని కుమార్, పాల్గొన్నారు అనంతరం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు కుటుంబాలు ఎస్సీ కాలనీ 12,11 డివిజన్ల నుండి బి,ఆర్,ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తాలి కాంగ్రెస్ నాయకులు లిమల్ల ప్రదీప్‌లి ఆధ్వర్యంలో 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వటం జరిగింది. స్థానిక శాసనసభ్యులు శాసనసభాపక్ష మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు. లిగట్టి గుండె రవి, గట్టి గుండె వెంకటేశ్వరరావు, ఆర్ కృష్ణ, ఆర్ సుధాకర్, ఏసు పోగు విజయ్, ఏసు పోగు బాబు, చెరుకుమల్లి దేవా, జి ఆనంద్, జి కౌశిక్, జి జాన్ ప్రసాద్, జి జీవన్, దుబాసి బాజీ, మారాబత్తుల కోటేశ్వరరావు, మేకల శ్రీను, గట్టిగుండే ప్రదీప్ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలని పట్టించుకోవడం విస్మరించారని దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, నిరుద్యోగ భృతి ఇస్తానని మోసపూరిత మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని టిఆర్ఎస్ పార్టీతో విసుకు చెంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లే నేటికీ ఎస్సీ కాలనీలో దర్శనమిస్తున్నాయని పేదలను పట్టించుకునేది కాంగ్రెస్ పార్టీ అని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణులి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసురం శెట్టి కిషోర్‌లి ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మున్సిపాలిటీ కౌన్సిలర్ లికోనధని కుమార్‌లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్‌లి కాంగ్రెస్ నాయకులు లిపారుపల్లి విజయకుమార్ కర్నాటి రామారావులి మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యా, గద్దల లాలయ్యా, మోదుగు బాబు, గద్దల విజయ్, ఆదిమూలం శ్రీనివాసరావులి మొదలగువారు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మధిర ఆగస్టు 15 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు ఘనంగా జరిగాయి. ముందుగా పార్టీ సీనియర్ నాయకులు గద్దల ప్రకాశరావు, వంగాలరామకోటి, మేడేపల్లి రాణి మహాత్మాగాంధి, అంబేద్కర్ ల చిత్రపటాలకు, నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు జాతీయజండాను ఎగురవేసారు ఈ సందర్భంగా మల్లాది మాట్లాడుతూ. బ్రిటిష్ పాలకుల చెరనుండి స్వాతంత్ర్యం సాధించే క్రమంలో, నాటి ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్ష రగిల్చి పోరాటం చేసిన ఎందరో మహనీయుల కృషిని గుర్తుచేసుకోవాలని, అట్టి త్యాగధనులు నిర్దేశించిన మార్గంలో సోదరభావంతో ముందుకు పయనించాలని, సామాజిక అసమానతలు తొలిగించేందుకు డా.బిఆర్ అంబేద్కర్ కొన్ని వర్గాలకు రిజర్వేషన్ కల్పిస్తే, ఉమ్మడి రాష్ట్రం లో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్త్రీలకు, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ పెట్టి సముచిత స్థానం కల్పించారని మల్లాది హనుమంతరావు తెలిపారు ఈ కార్యక్రమంలో, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ పేర్కొన్నారు.టౌన్ టిడిపి కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, మునిసిపాలిటీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, తెలుగుయువత రాష్ట్ర ప్రచార కార్యదర్శి యలమంచిలి శివ, పార్టీ నాయకులు గద్దల ఏసోబు, పాశం రామనాథం, కోటేశ్వరరావు, మేడా వెంకటేశ్వరరావు, ఐటిడిపి బాధ్యులు అనుమోలు సతీష్, యర్రం వెంకటకృష్ణ, ప్రకాష్ రావు , వెంకటేశ్వర్లు , ప్రసాద్, కనకారావు, సుందర్ రావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## రూమర్స్ పై స్పందించిన "భోళా శంకర్" మేకర్స్!




మెగాస్టార్ చిరంజీవి హీరోగా మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా దర్శకుడు మెహర్ రమేష్ తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "భోళా శంకర్" కోసం అందరికీ తెలిసిందే. మరి కీర్తి సురేష్ అలాగే సుశాంత్ లాంటి యంగ్ నటులు నటించిన ఈ చిత్రం విషయంలో చాలానే రచ్చ రిలీజ్ డేట్ నాటి నుంచి నడిచింది. ఇక ఇదిలా ఉండగా ఈ చిత్రం విషయంలో ఇప్పటివరకు పలు ఊహించని వార్తలు రూమర్స్ వెబ్ మీడియాలో ప్రచారం కాగా వాటికి నిర్మాత క్లారిటీ అంటూ కొన్ని చాట్స్ సహా పలు స్టేట్మెంట్స్ కూడా వైరల్ కాగా అసలు మేకర్స్ అయితే ఓ తుది క్లారిటీ భోళా శంకర్ వైపు నుంచి అందించారు. ప్రస్తుతం భోళా శంకర్ విషయంలో నడుస్తున్న రూమర్స్ కానీ ఫేక్ ప్రచారాలు గాని ఒక్క పర్సెంట్ గాని నిజం కాదు అవి అన్ని అబద్దాలు అని అలాగే నిరాధారిత ఆరోపణలు అని వారు వారించారు. ఆ వార్తలని ఎవరూ నమ్మవద్దని కోరుకుంటున్నామని అలాగే దానితో పాటుగా అసలు ఆ మ్యాటర్ కోసం డిస్కషన్ కూడా అవసరం లేదు అని క్లారిటీ ఇచ్చారు.

## సైంధవ్.. క్యారెక్టర్స్ తోనే హైప్ పెంచేస్తున్నారుగా..




రెగ్యులర్ కమర్షియల్ సినిమాల తర్వాత చాలామంది హీరోలు కొన్ని డిఫరెంట్ కథలను సెలెక్ట్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇక సీనియర్ హీరోల్లో మంచి క్రేజ్ ఉన్న విక్టరీ వెంకటేష్ కూడా ఇప్పుడు అదే తరహాలో అడుగులు వేస్తున్నారు. యువ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో అతను చేస్తున్న సైంధవ్ సినిమాపై అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ టీజర్స్ కూడా పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేశాయి. గతంలో ఎప్పుడు లేనంతగా వెంకటేష్ నుంచి హై వోల్టేజ్ యాక్షన్ ఈ సినిమాలో హైలెట్ కాబోతోందనీ తెలుస్తోంది. విక్టరీ వెంకటేష్‌కి 75వ సినిమాగా వస్తున్న సైంధవ్ చిత్రం ప్రతిభావంతులైన ఇక ప్రముఖ నిర్మాణ సంస్థ నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ బోయనపల్లి ఈ సినిమాను గ్రాండ్ గా భారీ బడ్జెట్ లో నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇటీవలే షూటింగ్‌లో 8 మంది కీలక నటీనటులతో హై-ఆక్టేన్ ఎమోషనల్ క్లైమాక్స్‌ను ముగించారు. ఇక స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, చిత్ర నిర్మాతలు సినిమాలోని 8 ప్రధాన పాత్రలను పరిచయం చేయడానికి ఒక చిన్న వీడియోను విడుదల చేశారు. వెంకటేష్, నవాజుద్దీన్ సిద్ధిఖీ, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరేమియా, సారా మరియు జయప్రకాష్ ప్రధాన తారాగణంను హైలెట్ చేశారు. కథ మొత్తం ఈ పాత్రల చుట్టూనే తిరుగుతుంది. ప్రతిభావంతులైన నటీనటులందరినీ ఒకేసారి హైలెట్ చేసి బజ్ క్రియేట్ చేశారు. ప్రమోషన్స్ విషయంలో కూడా దర్శకుడు శైలేష్ మొదటి నుంచి కూడా విభిన్నంగా ఆలోచిస్తున్నాడు.

అంతే కాకుండా సినిమా అప్డేట్స్ పర్ఫెక్ట్ టైమ్ లో రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంతోష్ నారాయణన్ సంగీతం అందించగా, ఎస్ మణికందన్ కెమెరా మెన్ గా వర్క్ చేస్తున్నారు. గ్యారీ బిహెచ్ ఎడిటర్ అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. కిషోర్ తాళ్లూరు సహ నిర్మాత. సైంధవ్ అనేది పాన్ ఇండియా మూవీ, ఇది డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా అన్ని సౌత్ ఇండియన్ లాంగ్వేజెస్ లోనే కాకుండా హిందీలో కూడా విడుదల కానుంది. మరి ఈ సినిమాతో వెంకటేష్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సక్సెస్ ను అందుకుంటాడో చూడాలి.

## ముంబయి వార్తలపై స్టార్ హీరో క్లారిటీ



తమిళ స్టార్ హీరో సూర్య గురించి మీడియాలో ఎప్పుడూ ఏదో ఒక వార్త చక్కర్లు కొడుతూనే ఉంది. అయితే ఆయన గురించి వచ్చే వార్తలు కొన్ని పట్టించుకునేవిగా ఉండవు. కానీ ఇటీవల ఆయన ముంబయికి మకాం మార్చాడు అంటూ వస్తున్న వార్తలు మాత్రం ఆయన అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. కుటుంబంతో సహా సూర్య ముంబయి వెళ్లి పోయాడు అనే వార్తలు గత కొన్ని రోజులుగా వస్తున్నాయి. మీడియాలో వస్తున్న వార్తలకు సూర్య స్పందించలేదు. కానీ తాజాగా సూర్య ఫ్యాన్స్ మీట్ లో పాల్గొన్నాడు. ఫ్యాన్స్ తో చిట్ చాట్ సందర్భంగా ఈ విషయం ప్రస్థావనకు వచ్చింది. ఒక అభిమాని మాట్లాడుతూ మీరు ముంబయి మకాం మార్చినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తల్లో నిజం ఎంత అన్నట్లుగా ప్రశ్నించడం జరిగింది. ఫ్యాన్ ప్రశ్నకు సూర్య స్పందిస్తూ.. ముంబయికి మకాం మార్చినట్లుగా వస్తున్న వార్తలు నిజం కాదని క్లారిటీ ఇచ్చాడు. తన ఇద్దరు పిల్లలు కూడా చదువు నిమిత్తం ముంబయిలో ఉంటున్నారు. అప్పుడప్పుడు వారిని చూడ్డానికి మేము వెళ్తున్నాం తప్ప మేము మొత్తం ముంబయికి మకాం మార్చలేదు అంటూ సూర్య అధికారికంగా పేర్కొన్నాడు. ఈ మధ్య కాలంలో సూర్య పాన్ ఇండియా రేంజ్ సినిమాలు చేస్తున్నాడు. ప్రస్తుతం శివ దర్శకత్వం లో కంగువ అనే సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు తమిళ సినీ ఇండస్ట్రీ రికార్డులను బ్రేక్ చేయడం ఖాయం అన్నట్లుగా అంతా నమ్మకంగా ఉన్నారు. ఇప్పటికే వచ్చిన టైటిల్ టీజర్, పోస్టర్స్ ఇంకా ఇతర వీడియోలు సినిమా పై అంచనాలు ఆకాశానికి పెంచుతున్నాయి. ఈ సినిమా తో సూర్య పాన్ ఇండియా రేంజ్ లో భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అన్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు.

## యూఎస్ ని కమ్మేస్తున్న "సలార్" మేనియా.!




పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా పాన్ ఇండియా మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్". మరి ఇది అయితే ఇండియన్ సినిమా నుంచి వరల్డ్ వైడ్ గా ఓ బిగ్గెస్ట్ రిలీజ్ కి వెళ్లబోతుండగా ఈ చిత్రం ఓవర్సీస్ రిలీజ్ పై యూఎస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిరా వారు క్రేజీ అప్డేట్ ని అయితే అందించారు. మరి ఇది వరకే యూఎస్ లో ఉన్న సినీ మార్క్ చైన్ అన్నిటిలో కూడా "సలార్" చిత్రం విడుదల కాబోతుండగా ఇపుడు అయితే యూఎస్ లో ఉన్న మార్కస్ థియేటర్స్ చైన్ అన్నిటిలో కూడా సలార్ చిత్రం విడుదల కాబోతున్నట్టుగా అనౌన్స్ చేశారు. దీనితో ఈ భారీ చిత్రం రిలీజ్ యూఎస్ ని కమ్మేస్తుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందించగా హొంబళే ఫిల్మ్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## జైలర్ దర్శకుడు తెలుగు హీరోలను అవమానించారా..?



డ్రగ్స్, స్మగ్లింగ్, పిల్లల అక్రమ రవాణ, టెర్రరిజం.. వంటి సీరియస్ కథలకు డార్క్ కామెడీ జోడించి భిన్ చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్. కెరీర్ ఆరంభంలోనే స్టార్ యాక్టర్స్ తో సినిమాలు చేస్తున్న ఆయన తాజాగా సూపర్ స్టార్ జైలర్ చిత్రంతో భారీ గ్రాండ్ హిట్ ను అందుకున్నారు. ఈ చిత్రం కోలీవుడ్ తో పాటు వరల్డ్ వైడ్ గా బాక్సాఫీస్ ముందు వసూళ్ల వర్షం కురిపిస్తోంది. తెలుగులోనూ చిరు భోళాశంకర్ డిజాస్టర్ అవ్వడం వల్ల మరిన్ని వసూళ్లను అందుకుంటూ దూసుకెళ్తోంది. అయితే ఈ చిత్రంలో టాప్ కమెడియన్ అండ్ వెర్సటైల్ యాక్టర్ సునీల్ ఓ పాత్ర పోషించిన సంగతి తెలిసింది. ఆయన పాత్రను తీర్చిదిద్దిన తీరు ఓ వర్గం తెలుగు ఆడియెన్స్ కు నచ్చలేదని తెలుస్తోంది. దర్శకుడు నెల్సన్ కుమార్ పై కాస్త ఆగ్రహానికి గురి చేసింది. ఈ చిత్రంలో సునీల్ ను ఓ డంబ్ తెలుగు హీరోగా చూపించారట. అలాగే మాకింగ్ తెలుగు స్టార్స్ మైండ్ లెస్ మసాలా ఫిల్మ్స్ చేస్తున్నట్లుగా సబ్ టైటిల్స్ వచ్చాయట. సినిమా సెకండాఫ్ లో సునీల్ డంబ్ (చెముడు) కామెడీ కాస్త ఎక్కువగా ఉంది. ఇదంతా చూసిన తెలుగు సినీ ప్రియులు దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ పై కాస్త మండి పడుతున్నారు. తెలుగు స్టార్స్ ను ఇలా ఎందుకు చూపించావంటూ ప్రశ్నిస్తున్నారు. ఇది సైరన విధానం కాదని సూచిస్తున్నారు. ఇకపై తెలుగు మార్కెట్ ను దృష్టిలో పెట్టుకుని సినిమా చేసేటప్పుడు ఎలాంటి పాత్రలు క్రియేట్ చేయాలో నేర్చుకోమని అంటున్నారు. ఇకపై ఇలాంటి చెత్త పాత్రలు సృష్టిస్తే ఊరుకునేదే లేదని స్మాల్ హింట్ అండ్ వార్నింగ్ ఇస్తున్నారు. అయితే ఈ స్మాల్ కాంట్రవర్సీ పెద్దగా హైలైట్ అవ్వలేదు. నెల్సన్ దిలీప్ కుమార్ పై ఎఫెక్ట్ చూపలేదు. కానీ ఏది ఏమైనా ఇకపై తెలుగు హీరోలు, యాక్టర్ల గురించి పాత్రల ను తీర్చిదిద్దే తీరు విషయంలో కాస్త జాగ్రత్తగా వహించడం మంచిది. ఎందుకంటే ఆయనకు ఈ సినిమా అవకాశాలు అంత ఈజీగా రాలేదు. ఎన్నో విమర్శలను కూడా అందుకున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ తొలి సినిమా వేటై మన్నన్ ఆదిలోనే మొదలై ఆగిపోయింది. ఆ తర్వాత నయనతారతో తీసిన కొలమావు కోకిల, వరుణ్ డాక్టర్ సినిమాలు కష్టాలను ఎదుర్కొన్న మంచి హిట్ గా నిలిచాయి. కానీ ఆ తర్వాత విజయ్ దళపతితో తీసిన బీస్ట్ మిశ్రమ స్పందనలను అందుకుంది. ఇప్పుడు జైలర్ విషయంలోనూ ఆయన ఎన్నో విమర్శలను ఎదుర్కొన్నారు. కానీ రజనీ సపోర్ట్ తో గట్టెక్కారు. కాబట్టి నెల్సన్ సినిమాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరముంది.

## "మార్క్ ఆంటోనీ" రిలీజ్ డేట్ ఫిక్స్!




కోలీవుడ్ యాక్షన్ హీరో విశాల్ హీరోగా వెర్సటైల్ నటుడు ఎస్ జె సూర్య కూడా ఓ ముఖ్య పాత్రలో నటించిన లేటెస్ట్ చిత్రం "మార్క్ ఆంటోనీ". దర్శకుడు ఆదిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ఈ చిత్రం తమిళ్ సహా తెలుగులో కూడా మంచి బజ్ ని సంతరించుకోగా ఇక ఈ చిత్రాన్ని అయితే మేకర్స్ గత కొన్నాళ్ల కితమే ఈ ఏడాది వినాయక చవితి కానుకగా రిలీజ్ చేస్తున్నట్టుగా ఫిక్స్ చేయగా..ఇప్పుడు ఈ ఇండిపెండెన్స్ డే సందర్భంగా అయితే అనౌన్స్ చేసారు. ఇక దీనితో ఈ చిత్రం సరిగ్గా మరో నెల రోజుల్లో సెప్టెంబర్ 15న అయితే రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. దీనితో ఈ చిత్రం డేట్ అయితే ఇప్పుడు ఫిక్స్ అయ్యింది. మరి ఈ చిత్రంలో మరో టాలెంటెడ్ నటుడు ఆర్య మరో ముఖ్య పాత్రలో నటించగా జీవీ ప్రకాష్ సంగీతం అందించాడు అలాగే మినీ స్టూడియోస్ వారు నిర్మాణం వహించారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989